తెలంగాణ
TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | శుక్రవారం-26-సెప్టెంబర్-2025 | సంపుటి:3 | సంచిక:121 | పేజీలు:8 | వెల: రూ.5 | www.telanganamuchatlu.in

# అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలి

- విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలి
- అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):**
రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ విభాగం హెచ్చరికల నేపథ్యంలో, అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలర్ట్‌గా ఉండి, ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని చెప్పారు. అవసరమైన పక్షంలో, లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని కాజ్‌వేలను పరిశీలించి, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందుగానే ట్రాఫిక్‌ను నిలిపివేయాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. వేలాడుతున్న విద్యుత్ వైర్లను వెంటనే తొలగించి, ప్రాణ నష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ, విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి కోరారు. వర్షం కురిసే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు రోడ్లపైకి రావద్దని సూచించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రా, హెచ్ఎండబ్ల్యూఎస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క

**ఇందిరా మహిళా శక్తి బజార్‌లో చిరు జల్లులు కురుస్తున్నా మహిళలతో కలిసి ఉత్సాహంగా బతుకమ్మ ఆడిన మంత్రి**

**(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):**
తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఆనందోత్సాహాలతో మహిళలు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా గురువారం నాడు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, సంబరాల్లో భాగమైన మంత్రి సీతక్క ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిరు జల్లులు కురుస్తున్నా ఉత్సాహంతో. ఒక్కేసి పువ్వేసి, చందమామ అంటూ మహిళలతో కలిసి ఆనందంగా బతుకమ్మ ఆడిన మంత్రి సీతక్క మహిళల్లో ఉత్సాహం నింపారు. మంత్రి సీతక్క ముందుగా సచివాలయంలో మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం వెంగళరావు నగర్‌లోని మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టరేట్ కార్యాలయంలో మహిళా సిబ్బందితో బతుకమ్మ ఆడి వారిని ఉత్సాహపరిచారు.

మిగతా 2లో..



## తల్లిదండ్రుల కష్టాల్ని గుర్తుంచుకుంటే విద్యార్థులు లక్ష్యాన్ని చేరుతారు

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్**


**(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):**
ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మండల కేంద్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌తో ఎమ్మెల్యేలు రాగమయి దయానంద్ , రాందాస్ నాయక్ , జిల్లా కలెక్టర్ మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, నేతలతో కలిసి రూ.75 లక్షలతో నిర్మించిన షాదీఖానా ప్రారంభోత్సవం మరియు రూ. 75 లక్షలతో అంబేద్కర్ లైబ్రరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

మిగతా 2లో..



## స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు : హైకోర్టు

- జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో తన పేరు చేర్చడంపై స్మిత అభ్యంతరం
- కమిషన్ నివేదికను కొట్టివేయాలంటూ న్యాయస్థానంలో పిటిషన్
- ఈ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దన్న కోర్టు



**(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):**
కాళేశ్వరం ప్రాజెక్టు కేసులో సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఆమెపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఘోష్ కమిషన్ విచారణ జరిపి ప్రభుత్వానికి సమర్పించిన నివేదిక అమలును నిలిపివేయాలంటూ స్మితా సభర్వాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై వాదనలు విన్న ధర్మాసనం.. నివేదిక ఆధారంగా ఆమెపై చర్యలు తీసుకోవద్దని ప్రభుత్వానికి స్పష్టం చేసింది. స్మితా సభర్వాల్ గత ప్రభుత్వ హయాంలో సీఎంవోలో అదనపు కార్యదర్శిగా పనిచేశారు.

మిగతా 2లో..

## ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారు: కేటీఆర్

- పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపు
- అందరితో మమేకం కావాలని, గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించాలన్న కేటీఆర్



**(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, తెలంగాణ ప్రజానీకం బీఆర్ఎస్, కేసీఆర్ వైపు చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈరోజు పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

మిగతా 2లో..

## ఆర్టీసీ బస్సెక్కితే దసరాకు లక్కీ డ్రా నిర్వహణ

**(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):**
దసరా పండుగ నేపథ్యంలో తమ బస్సుల్లో ప్రయాణించేవారికి లక్కీ డ్రా నిర్వహించాలని టీజీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. ఈ లక్కీ డ్రాలో రీజియన్‌కి ముగ్గురు చొప్పున 33 మందికి రూ.5.50 లక్షల విలువ గల బహుమతులను సంస్థ అందజేయనుంది. ఒక్కో రీజియన్‌కు ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలను సంస్థ ప్రకటించింది.




ఈ లక్కీ డ్రాలో పాల్గొనాలంటే ఈ నెల 27 నుంచి అక్టోబర్ 6వ తేదీ వరకు టీజీఎస్ఆర్టీసీకి చెందిన హైఎండ్ బస్సులైన సెమీ డీలక్స్, మెట్రో డీలక్స్, డీలక్స్, సూపర్ లగ్జరీ, లహరి నాన్ ఏసీతో పాటు అన్ని రకాల ఏసీ బస్సుల్లో ప్రయాణించిన వారే అర్హులు.

మిగతా 2లో..

## సినిమా రేట్లపై వివాదం..

**(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):**
టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన సినిమాకు సంబంధించి టికెట్ రేట్లపై తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో మూవీ యూనిట్‌కు తాత్కాలిక ఊరట లభించింది. ఈ రోజు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం, సినిమా టికెట్ ధరలపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును రేపటి వరకూ సస్పెండ్ చేసింది.

మిగతా 2లో..





## స్థానిక ఎన్నికపై కాంగ్రెస్ కన్ఫ్యూజన్‌లో ఉంది

- 20నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏం చేయాలో అర్థం కానీ కన్ఫ్యూజన్‌లో ఉంది
- రఘునందన్ రావు సెటైర్లు

2లో

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకల్లో మంత్రి సీతక్క

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత మాదాపూర్‌లోని ఇందిరా మహిళా శక్తి బజార్‌లో మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులతో బతుకమ్మ ఆడి వారితో కలసి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. మహిళా సంఘ సభ్యుల వ్యాపార అనుభవాలను తెలుసుకున్నారు. మహిళలకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ''బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల గౌరవానికి ప్రతీక. ఇది మన సంస్కృతి, సంప్రదాయాలకు మూలస్తంభం. మహిళలు ఒక్కటిగా కూడి బతుకమ్మ ఆడటం సమాజంలో ఐక్యతను పెంపొందిస్తుంది'' అని పేర్కొన్నారు. మహిళా మణుల ఆర్థిక స్వలంబన కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించారు. పెట్రోల్ బంకుల నిర్వహణ లో, ఇతర వ్యాపార రంగాల్లో సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ సాధించిన విజయాలను అభినందించారు. ప్రతి ఏడాది 25 వేల కోట్లకు తగ్గకుండా బ్యాంకింగ్ లోన్లు ఇప్పిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, ఇందిరా మహిళా శక్తి వంటి వేదికల ద్వారా మహిళలకు ఆర్థిక బలాన్ని, సామాజిక గుర్తింపును కల్పించేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి సీతక్క తో పాటు, మహిళా అభివృద్ధి సహకార కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్రు శోభారాణి, సెర్ప్ దివ్య దేవరాజన్, కాంగ్రెస్ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తల్లిదండ్రుల కష్టాల్ని గుర్తుంచుకుంటే విద్యార్థులు లక్ష్యాన్ని చేరుతారు

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. కల్లూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఆషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు యూనిఫామ్, నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఆషా ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ బుక్స్ అందిస్తోన్న డాక్టర్ మట్టా దయానంద్, రాగమయి కు అభినందనలు. ఈ కాలేజీలో అడుగు పెట్టగానే నేను చదువుకున్న రోజులు గుర్తుకొచ్చాయి. పదో తరగతి పాసైన తర్వాత ఇంటర్ ఇదే కాలేజీలో చేరాను. ఇక్కడికి మూడున్నర కిలో మీటర్ల దూరంలో ఉన్న నారాయణపురం నుంచి రోజూ నడిచి వచ్చే వాడిని. మా నాన్నను సైకిల్ కొనివ్వమంటే రెండు నెలలు పట్టింది. మాది మధ్య తరగతి రైతు కుటుంబం. కాలేజీ నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత వ్యవసాయ పనులు చేస్తుండే వాడిని. ఓ మధ్య తరగతి రైతు కుటుంబంలో పుట్టి ఈరోజు ఈ స్థాయికి ఎదిగాను. మంత్రిగా మీకు సేవ చేసే అవకాశం దక్కినందుకు అదృష్టవంతుడిని అన్నారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థుల్లో చాలా మంది వ్యవసాయ నేపథ్యం నుంచి వచ్చిన వారే ఉన్నారు. తల్లిదండ్రుల కష్టాల్ని గుర్తుంచుకుంటే విద్యార్థులు లక్ష్యాన్ని చేరుతారు. వారి ఆశయం నెరవేరుతుంది. కష్ట పడే స్వభావం ఉంటే సాధ్యం కానిదేది ఉండదు. విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరుకుంటున్నాను. రాష్ట్ర ప్రభుత్వం విద్య,వైద్యానికి ప్రాధాన్యత నిస్తోంది. విద్యార్థులు కోరినట్టుగా 15 రోజుల్లోపే ఇక్కడ హాస్టల్, డిజిటల్ స్కిల్స్ నేర్చుకోవడానికి ఏర్పాట్లు చేస్తాం. పర్మినెంట్ హాస్టల్ బిల్డింగ్ నిర్మాణానికి త్వరలోనే శంకుస్థాపన చేసుకుందాం. ఈ కాలేజ్ స్టూడెంట్ గా ఈ ప్రాంత అభివృద్ధి కోసం నా వంతుగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. అనంతరం మార్కెట్ యార్డులో నిర్వహించిన మన బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్నించింది. ఈ సందర్భంగా ఆడబిడ్డలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ తెలియజేశారు

## స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు : హైకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

ఘోష్ కమిషన్ రిపోర్టు ఆధారంగా తనపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యంతర ఆదేశాలివ్వాలని కోరారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తనను సాక్షిగా పిలిచిందని, అయితే తనపై ఆరోపణలు చేసే ముందు చట్టప్రకారం ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని తెలిపారు. విచారణ కమిషన్ చట్టం 1952లోని 8బీ, 8సీ సెక్షన్ల ప్రకారం నోటీసు ఇచ్చి వివరణ తీసుకోవాలన్న నిబంధనలను కమిషన్ అమలు చేయలేదని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, రాష్ట్ర ప్రభుత్వ అధికారిగా ఆ నిర్మాణ పురోగతిని సమీక్షించానని తెలిపారు. సీఎంవో ప్రత్యేక కార్యదర్శి హోదాలో మూడు బ్యారేజీల నిర్మాణ స్థలాలను కూడా సందర్శించినట్టుగా కమిషన్ నివేదికలో ఉన్నదని పేర్కొన్నారు. మేడిగడ్డ, అన్నారం, సుందిల్ల బ్యారేజీల నిర్మాణానికి పరిపాలనా అనుమతి, ఆమోదాల మంజూరులో తన ప్రమేయం లేదని తెలిపారు. తనకు వ్యతిరేకంగా వాంగ్మూలం ఇచ్చిన సాక్షులను విచారించే అవకాశం కూడా కల్పించకపోవడం చట్ట వ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో తన పాత్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు లోబడి ఉన్నదని తెలిపారు. క్యాబినెట్ ఎదుట ఫైళ్లు ఉంచలేదు కాబట్టి చర్యలు తీసుకోవాలని కమిషన్ పేరొనడం చెల్లదని తెలిపారు. కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటే తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లుతుందని తెలిపారు. నివేదిక రద్దు చేయాలనని, తుది ఉత్తర్వులు వెలువరించే వరకు నివేదిక అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

## ఆర్టీసీ బస్సెక్కితే దసరాకు లక్కీ డ్రా నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సర్వీసుల్లో ఎక్కిన ప్రయాణికులు తమ ప్రయాణం పూర్తయిన తర్వాత టికెట్ పై తమ పూర్తి పేరు, ఫోన్ నెంబరు రాసి బస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్ ల్లో వేయాల్సి ఉంటుంది. ఈ నెల 27 నుంచి అక్టోబర్ 6 వరకు చేసిన ప్రయాణాలను మాత్రమే లక్కీ డ్రాకి సంస్థ పరిగణనలోకి తీసుకుంటుంది. ముందస్తు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు ఈ లక్కీ డ్రాలో పాల్గొనవచ్చు.

లక్కీ డ్రా విజేతలకు ఘనంగా సన్మానం..

లక్కీ డ్రా అనంతరం డ్రాప్ బాక్స్‌లను సంబంధిత ఆర్ఎం కార్యాలయాలకు చేర్చి.. ప్రతి రీజియన్ పరిధిలో లక్కీ డ్రా నిర్వహించి ముగ్గురి చొప్పున విజేతలను అక్టోబర్ 8న అధికారులు ఎంపిక చేస్తారు. లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందజేసి సంస్థ ఘనంగా సన్మానిస్తుంది. దసరా లక్కీ డ్రాలో ప్రయాణికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ కోరారు. లక్కీ డ్రాకు సంబంధించిన పూర్తి వివరాలకు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 04069440000, 040 23450033 తో పాటు స్థానిక డిపో మేనేజర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. దసరాకు సొంతూళ్లకు వెళ్లే వారికి ఇబ్బందులు కలగకుండా టీజీఎస్ఆర్టీసీ పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని, ప్రయాణికుల సౌకర్యార్థం 7754 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రయాణికుల రద్దీని బట్టి మరిన్నీ ప్రత్యేక బస్సులను నడపాలని అధికారులకు ఆదేశించామని తెలిపారు.

## మంత్రి కొండా సురేఖతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):



తెలంగాణ రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖతో గురువారం సచివాయలంలోని ఫారెస్టు మినిస్టర్ ఛాంబర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బతుకమ్మ కుంట పునరుద్ధరణ విషయంలో హైడ్రా చూపిన చొరవను, కమిషనర్ రంగనాథ్‌ను మంత్రి సురేఖ అభినందించారు. బతుకమ్మ కుంట పునరుద్ధరించినందుకు శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. అయితే, తన పరిధిలో ఉన్న ఎండోమెంటు శాఖలోని భూముల పరిరక్షణకు హైడ్రా సాయం అవసరమని మంత్రి గుర్తు చేశారు. దీనిపై హైడ్రా కమిషనర్ స్పందిస్తూ.. సీఎం అనుమతితో చర్యలు తీసుకుంటామని మంత్రి సురేఖకు వివరణ ఇచ్చారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పరిక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. అందుకోసం ప్రభుత్వ పరంగా%ౌ% శాఖ పరంగా కావాల్సిన సాంకేతిక అంశాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. హైడ్రా వచ్చాక చేపట్టిన పనుల వివరాలను రంగనాథ్ మంత్రికి సమగ్రంగా వివరించారు. అయితే, మంచి పనులు చేసే సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఎదరవుతాయని, కానీ సామూహిక ప్రయోజనంలో భాగంగా చేశారని మంత్రి సురేఖ కొనియాడారు. హైడ్రా చేస్తున్న పనులు ప్రయోజనాలు రానున్న కాలంలో ప్రజలందరికీ తెలుస్తాయని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వరంగల్ నాలాల ఆక్రమణలను కూడా రంగనాథ్‌తో చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు తమకు సహకరించాలని అన్నారు. కాగా, బతుకమ్మ కుంట వేడకలకు మంత్రి సురేఖను, రంగనాథ్ ఆహ్వానించారు.

## ప్రజలు కేసీఆర్ వైపు చూస్తున్నారు: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్‌జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. అందరితో మమేకం కావాలని, గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్ హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. ప్రస్తుతం పల్లెల్లో నెలకొన్న పరిస్థితిని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా బీఆర్ఎస్ నేతలు బతుకమ్మ కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## సినిమా రేట్లపై వివాదం..

(మొదటి పేజీ తరువాయి)

కాగా, ఇటీవల సినిమాకు ప్రత్యేకంగా టికెట్ రేట్లు పెంచుకునేందుకు, బెనిఫిట్ షోలు నిర్వహించేందుకు అనుమతి ఇస్తూ తెలంగాణ సర్కార్ మెమో జారీ చేసింది. అయితే, ఈ మెమో.. సాధారణ టికెట్ ధరలతోపాటు అదనపు ఛార్జీలు వసూలు చేసి ప్రేక్షకుల నుంచి ఎక్కువ ఆదాయం సంపాదించుకునేందుకు వీలు కల్పిస్తుంది. అయితే, ఈ నిర్ణయంపై నమోదైన కేసును పరిశీలించిన తెలంగాణ హైకోర్టు మెమోను తాత్కాలికంగా ఆపేసింది. ఈ ఉత్తర్వులు ప్రభుత్వ విధానాలకు విరుద్ధంగా ఉన్నాయని, ప్రేక్షకుల హక్కులను దెబ్బతీస్తాయని స్పష్టం చేసింది. అయితే, నేడు సినిమా రేట్లపై యూనిట్‌కు హైకోర్ట్‌లో స్వల్ప ఊరట దక్కింది. సినిమా రేట్లపై సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ రేపటి వరకు సస్పెండ్ చేసింది.

## స్థానిక ఎన్నికపై కాంగ్రెస్ కన్ఫ్యూజన్‌లో ఉంది

(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):

- 20నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏం చేయాలో అర్థం కానీ కన్ఫ్యూజన్‌లో ఉంది.. రఘునందన్ రావు సెటైర్లు

స్థానిక సంస్థల ఎన్నికపై కాంగ్రెస్ ప్రభుత్వం దోబూచులాడుతోందని బీజేపీ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు విమర్శించారు. 20నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏం చేయాలో అర్థం కానీ కన్ఫ్యూజన్‌లో ఉందని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసమర్థతను, అవినీతిని, కుటుంబ పాలనను ఎండగడుతామని కాంగ్రెస్ చెప్పి అధికారంలోకి వచ్చిందని.. కానీ ఏం చేస్తోందని ప్రశ్నల వర్షం కురిపించారు. లక్ష కోట్లు కేసీఆర్ కుటుంబం నుంచి కక్కించి పేద ప్రజలకు అందిస్తామని కాంగ్రెస్ చెప్పలేదా అని ప్రశ్నించారు. నేడు డబ్బులు లేవని సంక్షేమ పథకాలు ఇవ్వలేని దుస్థితికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేరిందని ఆరోపించారు. పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో దోసుకున్న సొమ్ముతో కొందరు ఆగడం లేదని మండిపడ్డారు ఎంపీ రఘునందన్ రావు. బీఆర్ఎస్ నేతలు మీడియాను మేనేజ్ చేసి నోటికి వచ్చింది మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఇవాళ (గురువారం) సిద్ధిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో పండిట్ దీన్‌దయాల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో రఘునందన్ రావు మాట్లాడారు. వర్షాలు బాగా కురిశాయని.. ఒక దశలో వానలు



ఆగాలని అన్నదాతలు కోరుతున్నారని చెప్పుకొచ్చారు. ప్రకృతి, పర్యావరణం ప్రకోపిస్తోందని తెలిపారు. మనుషుల ప్రవర్తన మారి మంచి బుద్ధి ప్రసాదించాలని నవరాత్రుల సందర్భంగా కనక దుర్గమ్మను కోరుకున్నానని పేర్కొన్నారు. దేశంలో జాతీయ రహదారులు తప్పా మిగతా రహదారులపై కనీసం కారు వెళ్లే పరిస్థితి లేదని తెలిపారు ఎంపీ రఘునందన్ రావు.

నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రోడ్లు గుంతల మయంగా మారాయని వెల్లడిరచారు. దసరా సెలవులను ఉపాధ్యాయులు రద్దు చేసుకొని ఉద్యోగం చేయాలనే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు ఒత్తిడి చేస్తోందని ప్రశ్నించారు. దసరా సెలవుల కోసం ఊరు వెళ్లిన ఉపాధ్యాయులను ఉద్యోగం చేయాలని ఎందుకు అధికారులు కోరుతున్నారని నిలదీశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని.. ఇప్పటికీ కూడా అందుకు సంబంధించిన జీవో ఎందుకు పాస్ చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ జీవోపై ఎవరూ కోర్టుకి వెళ్తారో తెల్వని పరిస్థితిలో ఉద్యోగులను దసరా సెలవుల్లో కూడా పని చేయించడం సరికాదని చెప్పుకొచ్చారు. దసరా సెలవుల్లో కూడా ఉద్యోగులతో ప్రభుత్వం పని చేయిస్తోందని.. ఈ ఆలోచనను విరమించుకోవాలని కోరారు. తెలంగాణలో ఆడబిడ్డలకు ఎంతో ఇష్టమైన పెద్ద పండగ బతుకమ్మ, టీచర్లలో ఎక్కువ మంది మహిళలు ఉంటారని చెప్పుకొచ్చారు. దసరా సెలవుల్లో కూడా ఉపాధ్యాయులు పనిచేసే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేసిన ఆలోచనను మరోసారి పునరాలోచన చేయాలని రఘునందన్ రావు సూచించారు.

## హర్యానాలో ప్రాంతీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న కవిత

- ప్రాంతీయ పార్టీలకే తమ ప్రాంతాలపై ప్రేమ ఉంటుందన్న కవిత
- రాబోయే రోజుల్లో ఇక్కడ ఐఎన్ఎల్‌డీ అధికారంలోకి రాబోతుందన్న కవిత
- రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని హామీ ఇవ్వాలని వేదిక పైనుంచి చౌతాలకు సూచన



(హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు):

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత హర్యానాలో అక్కడి ప్రాంతీయ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్నారు. హర్యానాలోని రోహ్‌తక్‌లో జరిగిన ఇండియన్ నేషనల్ లోక్ దళ్ (ఐఎన్ఎల్‌డీ) పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ఉప ప్రధాని చౌదరి దేవీలాల్ 112వ జయంతి వేడుకల్లో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రాంతీయ పార్టీలకే తమ తమ ప్రాంతాలపై ప్రేమ ఉంటుందని ఆమె వ్యాఖ్యానించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఇన్నేళ్లుగా పరిపాలన చేస్తున్నప్పటికీ హర్యానా ప్రజలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. ఈ దేశంలో, హర్యానాలో రైతు వ్యతిరేక ప్రభుత్వం ఉందని ఆమె మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ఇక్కడ ఐఎన్ఎల్‌డీ అధికారంలోకి రాబోతుందనే విశ్వాసం తనకు ఉందని ధీమా వ్యక్తం చేశారు. హర్యానా ప్రభుత్వం రైతులకు ఇచ్చే విద్యుత్ ద్వారా వారిపై తీవ్ర భారం మోపే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. అదే తెలంగాణలో కేసీఆర్ రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వస్తే రైతులకు ఉచిత విద్యుత్ ఇస్తామని ఐఎన్ఎల్‌డీ అధినేత అభయ్ సింగ్ చౌతాలా రైతులకు హామీ ఇవ్వాలని కవిత వేదిక పైనుంచి సూచించారు.







# కల్లూరులో అభివృద్ధి పనులు – బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే

**కల్లూరు, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు):**

సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు పట్టణం అభివృద్ధి పనులు, పండుగ ఉత్సవాలు, ప్రజా సమస్యల పరిశీలనతో సందడిగా మారింది. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పలు కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలతో కలిసిపోయారు.

ముందుగా పట్టణంలో షాదీ ఖానాను ప్రారంభించిన మంత్రులు, కొత్త లైబ్రరీ భవనానికి శంకుస్థాపన చేశారు. కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 200 మంది విద్యార్థులకు ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, విద్యార్థులు కృషి చేసి ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. రాగమయి దంపతులు చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు.

తరువాత కల్లూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో వేలాది మంది మహిళలు, విద్యార్థులతో కలిసి ఆడిపాడారు. ప్రతి ఇంటిలో పండుగ వాతావరణం నెలకొని ఉందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల వల్ల ప్రజల జీవన స్థాయి మెరుగుపడుతోందని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమం లో భాగంగా ముత్తుగూడెం సమీపంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే వద్ద రైతులు కోరిన సర్వీస్ రోడ్ ఏర్పాటును జిల్లా కలెక్టర్ సమక్షంలో పరిశీలించారు. రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని మంత్రి, ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కార్యక్రమాల్లో వైరా ఎమ్మెల్యేలు, ఖమ్మం జిల్లా కలెక్టర్, కల్లూరు సబ్ కలెక్టర్, ఎంఆర్ఓ, ఎంపీడీఓ, ప్రభుత్వ అధికారులు, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ తరగతులు.!

- **అసిస్టెంట్ ఇంజనీర్ తెలంగాణ ట్రాన్స్కో, వై. విజయ్ చరణ్.**

**సత్తుపల్లి, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు):**



సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం స్వయంప్రతిపత్తి కలిగిన సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం గెస్ట్ లెక్చరర్ తరగతులు నిర్వహించారు. ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ (ఈఈఈ) రెండవ, మూడవ సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు కళాశాల ఈఈఈ విభాగాధిపతి కోటా రామకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ తరగతులు జరిగాయి.

ఈ సందర్భంగా 132/33 కేవీ సబ్ స్టేషన్ పై తెలంగాణ ట్రాన్స్కో అసిస్టెంట్ ఇంజనీర్ వై. విజయ్ చరణ్ విద్యార్థులకు కూలంకుషంగా వివరణ ఇచ్చారు. సబ్ స్టేషన్ నిర్మాణం, నిర్వహణ, పరికరాలు, డిస్ట్రిబ్యూషన్, మెయింటెనెన్స్ మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. అతను మాట్లాడుతూ, సాధారణంగా పవర్ జనరేషన్ స్టేషన్‌లో విద్యుత్తు ఉత్పత్తి అవుతుందని, కానీ సబ్ స్టేషన్‌లో మాత్రం ఉత్పత్తి జరగదని, దాని పాత్ర ప్రసారం లేదా పంపిణీ కోసం ఎక్కువ లేదా తక్కువ వోల్టేజ్‌గా విద్యుత్తును మార్చడమేనని చెప్పారు. సబ్ స్టేషన్లు వోల్టేజ్ స్థాయిలను ఒకటి నుండి మరొకదానికి మార్చడం, ఏసీని డీసీగా లేదా డీసీని ఏసీగా మార్పు చేయడం వంటి కీలక విధులను నిర్వహిస్తాయని వివరించారు.

అదేవిధంగా విద్యుత్ సబ్ స్టేషన్లు ఉత్పత్తి కేంద్రాలు మరియు వినియోగదారుల మధ్య జంక్షన్ పాయింట్‌లా పని చేస్తాయని, విద్యుత్తును సురక్షితంగా, విశ్వసనీయంగా పంపిణీ చేయడంలో అవి ప్రధాన పాత్ర పోషిస్తాయని తెలిపారు.

కళాశాల సెక్రటరీ & కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఇటువంటి గెస్ట్ లెక్చరర్ తరగతుల ద్వారా విద్యార్థులు ప్రత్యక్ష అనుభవం పొందుతూ సబ్జెక్ట్‌పై లోతైన అవగాహన సాధిస్తారని, చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని అన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ టుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ, ఇలాంటి తరగతులు ఇండస్ట్రియల్ బోధన అందుబాటులోకి రావడానికి దోహదం చేస్తాయని, విద్యుత్ రంగానికి ఈఈఈ విద్యార్థులే వెన్నెముక వంటివారని అన్నారు.

ఈఈఈ విభాగాధిపతి కోటా రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు మాత్రమే కాకుండా ఫ్యాకల్టీ మెంబర్స్ కూడా ప్రత్యేకమైన మెలకువలు నేర్చుకున్నారని తెలిపారు.

# అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వివరాలు

**మల్కాజ్గిరి, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు):**



మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి వినాయక్‌నగర్ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ బద్దం పుష్పలత, పరశురాం రెడ్డి నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న ప్రధాన అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన వివరాలు వెల్లడించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజ్గిరి చక్రబంధం నుంచి విముక్తి కోసం భారీగా నిధులు రాబట్టి పలు ప్రాజెక్టులకు అనుమతులు పొందినట్లు తెలిపారు.ముఖ్య అభివృద్ధి పనులు:వాజ్పేయి నగర్ ఆర్‌యుబి (అండర్‌పాస్): రూ.74.47 కోట్లు (జలమండలి రూ.10 కోట్లు, భూసేకరణ రూ.8 కోట్లు, విద్యుత్ శాఖ రూ.3 కోట్లు, సర్వీస్ రోడ్లు డ్రైనేజీ రూ.85 లక్షలు, వెడల్పు 9 మీ., ఎత్తు 5 మీ., పొడవు 103 మీ.)

**ఆర్.కే.పురం ఫ్లైఓవర్:** రూ.210 కోట్లు ఆర్‌యుబి: రూ.35 కోట్లు ఏఓసి రోడ్లు అభివృద్ధి: రూ.464 కోట్లు ల్యాండ్ స్వాప్ (భూమి మార్పిడి): రూ.442 కోట్లు తుర్కపల్లి ఆర్‌యుబి: రూ.5 కోట్లు జనప్రియ ఆర్‌యుబి: రూ.6.6 కోట్లు.గౌతమ్ నగర్ ఆర్‌యుబి: రూ.28 కోట్లు గౌతమ్ నగర్ 5 ఎంఎల్‌డి రిజర్వాయర్: రూ.14.95 కోట్లు

**సఫిల్గూడ యూపీహెచ్సీ:** రూ.1.43 కోట్లు (500 గజాల ప్రభుత్వ స్థలం) జిల్లా కోర్టు భవనం నిర్మాణం: రూ.42 కోట్లు అల్వాల్ ఫైర్ స్టేషన్: 11 గుంటల ప్రభుత్వ భూమి కేటాయింపు (జిహెచ్ఎంసి ఆమోదం కోసం కృషి) డిగ్రీ కాలేజ్ మౌలిక వసతులు: రూ.2 కోట్లు (జిల్లా కలెక్టర్ మను చౌదరి సహకారంతో) విద్యుత్ శాఖ అభివృద్ధి పనులు: రూ.42 కోట్లు (సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లు, సింగిల్ ఫేస్ టు త్రీ ఫేస్ మార్పిడి)జిహెచ్ఎంసి పనులు: అనేక సీసీ రోడ్లు, బాక్స్ డ్రైన్లు ఈ అభివృద్ధి కార్యక్రమాల సాధనలో మద్దతు అందించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి, జిహెచ్ఎంసి, రైల్వే, విద్యుత్ శాఖల అధికారులు,కార్పొరేటర్లు, నాయకులు, సిబ్బందికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

కార్పొరేటర్ మేకల సునీత, రాము యాదవ్, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, ఏకే మురుగేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాం రెడ్డి, జెఏసి వెంకన్న, జీకే హనుమంతురావు, చిన్న యాదవ్, ఉస్మాన్, శివ గౌడ్, హేమంత్ పటేల్, వంశీ ముదిరాజ్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు, యువత, మహిళలు హాజరయ్యారు.

# "ఎక్ దిన్, ఎక్సాత్ సాత్, ఎక్ గంట" శుభ్రతా దినోత్సవం ఘనంగా నిర్వహణ

- **నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి**

**నాగారం, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు):**

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "ఎక్ దిన్, ఎక్సాత్ సాత్, ఎక్ గంట" శుభ్రతా కార్యక్రమం లో భాగంగా, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో శుభ్రతా దినోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమాన్ని నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది మరియు కాలనీవాసులు కలిసి నిర్వహించారు. ఉదయపు ఒక గంటపాటు సమిష్టిగా పనిచేసి పరిసరాలను శుభ్రం చేశారు. కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ,"ప్రజల భాగస్వామ్యం శుభ్రతలో కీలకమైనది. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో శుభ్రతపై అవగాహన పెంపొందిస్తాయి. ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనడం ద్వారా మన వాతావరణం ఆరోగ్యకరంగా మారుతుంది" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, మేనేజర్ సురేష్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రావణ్ కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు




ప్రదీప్, ఎ. బాబు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.డబుల్ బెడ్‌రూమ్ కాలనీ శుభ్రతతో అందంగా మారడమే కాక, ప్రజల్లో శుభ్రతపై చైతన్యం పెంపొందించడంలో ఈ కార్యక్రమం మైలురాయిగా నిలిచింది.


# ఓయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**తార్నాక, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు):**

ఉస్మానియా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా బతుకమ్మ ఆటపాటల్లో పాల్గొన్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మను మధ్యలో ఉంచి, బతుకమ్మ పాటలకు అనుగుణంగా నృత్యాలు ప్రదర్శించగా, వాతావరణం ఉల్లాసభరితంగా ఉండింది.

కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ మంగు నాయక్‌లు మాట్లాడుతూ, తెలంగాణ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను విద్యార్థులు తెలుసుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు. పూలను దైవంగా పూజించే ఈ పండుగ విద్యార్థులకు సంప్రదాయ విలువలను తెలుసుకునే అవకాశం కలిగించిందని వారు తెలిపారు.ఈ వేడుకలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు కలిసి పాల్గొని సంస్కృతి పరిరక్షణలో తమ భాగాన్ని తీర్చుకున్నారు.





# వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**వనపర్తి,సెప్టెంబర్25(తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి పట్టణం ఆరో వార్డుకు చెందిన మల్లేష్ యాదవ్ - శిరీష వివాహ వేడుకలో వనపర్తి నియోజకవర్గ యువనాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు. వధూవరులకు అక్షింతలు వేసి, నిండు నూరేళ్లు పిల్లలతో సుఖసంతోషాలతో గడపాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, వనపర్తి టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, సీనియర్ నాయకులు ఎంట్ల రవి, పెద్దమందడి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు పెట్రోల్ బంక్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

- **నాణ్యమైన ఇంధనం అందించడమే లక్ష్యం – వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి,సెప్టెంబర్(25తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పోలీసు పెట్రోల్ బంక్ ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌లో నాణ్యత, పరిమాణం ఎక్కడా తగ్గకుండా ఇంధనం 24 గంటలు అందుబాటులో ఉంటుంది. కల్తీ లేని పెట్రోల్, డీజిల్ వాడితే వాహనాల ఇంజిన్లు ఎక్కువకాలం సజావుగా నడుస్తాయి. అనవసర రిపేర్లు, ఖర్చులు తగ్గుతాయి. కాబట్టి ప్రజలు, రైతులు తప్పనిసరిగా పోలీసు పెట్రోల్ బంక్‌ను సద్వినియోగం చేసుకోవాలి" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డిసిఆర్బి డీఎస్పీ ఉమామహేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, సిసిఎస్ సీఐ రవిపాల్, ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

**నాచారం, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు)**



నాచారం ప్రధాన రహదారిపై వాహనదారులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించింది. హబ్సిగూడ నుండి రాఘవేంద్ర నగర్, న్యూ రాఘవేంద్ర నగర్, శ్రీ రాఘవేంద్ర నగర్, అన్నపూర్ణ కాలనీ, ఇందిరానగర్, శాంతి గార్డెన్స్, రైతు బజార్‌తో పాటు జాన్సన్ గ్రామర్, సెయింట్ పీటర్స్, డెక్కన్ స్ప్రింగ్స్ వంటి పాఠశాలలకు వెళ్తున్న వాహనదారులు చాలా కాలంగా తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు.

రాఘవేంద్ర నగర్ చౌదరి హార్డ్‌వేర్ ముందు ఉన్న ఓపెనింగ్ మూసివేయడంతో వాహనదారులు ఈఎస్ఐ హాస్పిటల్ వరకు వెళ్లి యూటర్న్ తీసుకోవాల్సి వచ్చేది. దీని కారణంగా రాంగ్ రూట్‌లో ప్రయాణాలు, తరచూ ప్రమాదాలు, ట్రాఫిక్ రద్దీలు జరిగేవి. వాహనదారులు చలానాలతోనూ ఇబ్బందులు పడేవారు.ఈ సమస్యపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా, గురువారం ఇంజనీరింగ్, ట్రాఫిక్ అధికారులు కార్పొరేటర్‌తో కలిసి సమీక్షించారు.

అనంతరం చౌదరి హార్డ్‌వేర్ ముందు రోడ్డును తిరిగి తెరిచే పనులు ప్రారంభమయ్యాయి.రోడ్డు మధ్య సెంట్రల్ మీడియన్‌లో భాగాన్ని తొలగించి విశాలమైన ఓపెనింగ్ ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా స్కూల్ వ్యాన్లు, పెద్ద వాహనాలు సులభంగా యూటర్న్ చేసుకోవచ్చు. ట్రాఫిక్ నియంత్రణ కోసం మొదట కానిస్టేబుల్‌ను నియమించి, తరువాత సిగ్నల్, హైమాస్టర్ లైట్ ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.కాలనీవాసులు ఈ నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిఈ బాలకృష్ణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు నాగరాజు, నాయక్, బిఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, విటల్ యాదవ్, సుగుణాకర్ రావు, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**వనపర్తి,సెప్టెంబర్25(తెలంగాణ ముచ్చట్లు):**



వనపర్తి పట్టణానికి చెందిన మునీర్ కుమార్తె వివాహానికి హాజరు కాలేకపోయిన వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి, నేడు వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వధూవరులు సుఖసంతోషాలతో నిండిన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అనీష్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, పెబ్బేర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్, సీనియర్ నాయకులు ఎంట్ల రవి, పాష, ఇమ్రాన్, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక



## కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ ర్యాలీ

**చిలుకానగర్, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు):** :తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పండుగ బతుకమ్మ సంబరాల సందర్భంగా పీపుల్స్ ప్లాజా, నెక్లెస్ రోడ్డులో జరుగుతున్న రాష్ట్ర స్థాయి బతుకమ్మ వేడుకలకు చిలుకానగర్ డివిజన్ మహిళలు భారీ ర్యాలీగా బయలుదేరారు. ఈ ర్యాలీకి డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యం వహించారు.

మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, అలాగే ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల ప్రకారం ఈ ర్యాలీ నిర్వహించబడింది.

ఈ సందర్భంగా కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ప్రత్యేక ఉత్సవం. ఈ పండుగ గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత కే.సి.ఆర్. దే. నేడు బతుకమ్మ పండుగను దేశ విదేశాల్లోనూ ఎంతో వైభవంగా జరుపుకుంటున్నారు" అని తెలిపారు.కార్యక్రమంలో డివిజన్ మహిళా నాయకురాళ్లు, బిఆర్ఎస్ కార్యకర్తలు, వందలాది మహిళలు పాల్గొని బతుకమ్మ పాటలతో, రంగురంగుల బతుకమ్మలతో ఉత్సవాలను సందడిగా మార్చారు.



## రిటైర్ ప్రధానోపాధ్యాయుడు యూసుఫ్‌ను పరామర్శించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

**వనపర్తి,సెప్టెంబర్(25తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అనీష్ తండ్రి యూసుఫ్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకున్న వనపర్తి నియోజకవర్గ యువ నాయకుడు, ఏఐపిసి నేషనల్ హెడ్ (హెల్త్ కేర్ ప్రొఫెషనల్స్) డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి, యూసుఫ్ ను పరామర్శించారు.

ఈ సందర్భంగా ఆయన అనారోగ్య పరిస్థితిని తెలుసుకుని, కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు పొందారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అనీష్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, మండల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి, మండల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, పెబ్బేర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్, సీనియర్ నాయకులు ఎంట్ల రవి, ఇమ్రాన్, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.



## తులజ శ్రీ యూత్ అసోసియేషన్ ఆర్గనైజర్స్ దేవి నవరాత్రి ఉత్సవాలు

**చర్లపల్లి, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు)**

ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ పరిధిలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాలనీలో నిర్వహించిన శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో గురువారం పాల్గొన్నారు. తులజ శ్రీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి. యువకులు నియమనిష్టలతో అమ్మవారి మాలను ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం ఆనందదాయకం" అని అభినందించారు.ఈకార్యక్రమంలో కంటెస్టెంట్ కార్పొరేటర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్, సీసీఎస్ కాలనీల అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, కాలనీ జనరల్ సెక్రటరీ జె. సుధాకర్, సభ్యులు కిరణ్, మాదేశ్, తులజ శ్రీ యూత్ అసోసియేషన్ సభ్యులు అభి, అమూల్య, ఆశిష్, శివ, కుమార్, సాయి, వెంకటేష్, ఇతర బిఆర్ఎస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# పురస్కారాల పులిపాటి

- సామాజిక సేవకుడికి "జీ తెలుగు" అచీవర్స్ అవార్డ్
- -మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా అందజేత





**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 25, తెలంగాణ ముచ్చట్లు;**

ప్రతి కదలిక నిస్వార్థంతో కూడినదే అయితే గుర్తింపు దానంతట అదే వస్తుంది. పది మందికి సాయపడే మనసే ఉంటే ప్రశంసలు వాన జల్లులా కురుస్తాయి. సమాజంలో తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకుంటూ విశిష్ట సేవలతో నాటి భారత ప్రధాని మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా "వాగ్దేవి" విశిష్ట సేవా పురస్కారం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా "ఉత్తమ విద్యా సంస్థల అవార్డు"ను అందుకున్న ప్రఖ్యాత వ్యక్తి డాక్టర్ పులిపాటి ప్రసాద్ అమ్ముల పొదిలోకి మరో పురస్కారం వచ్చి చేరింది. సేవే శ్వాసగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన పులిపాటికి రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ న్యూస్ ఛానల్ "జీ తెలుగు" అచీవర్స్ అవార్డును బహుకరించింది. హైద్రాబాద్ నెక్లెస్ రోడ్ లోని జలవిహార్ కన్వెన్షన్ హాల్ లో బుధవారం సాయంత్రం "జీ తెలుగు" యాజమాన్యం ఈ పురస్కారాన్ని పులిపాటికి ప్రదానం చేసింది. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, సినీ దర్శకుడు హరి శంకర్, ఏఐజీ హాస్పిటల్ చైర్మన్ నాగేశ్వర రెడ్డి, జీ తెలుగు చీఫ్ ఎడిటర్ భరత్ కుమార్ లు "జీ తెలుగు అచీవర్స్" అవార్డును పులిపాటి ప్రసాద్ కు బహుకరించారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, సినీ నటుడు, రచయిత తనికెళ్ళ భరణి, ప్లే బ్యాక్ సింగర్ మంగ్లీ, రికార్డ్ హోల్డింగ్ మౌంటెనీర్ కళావత్ పూర్ణ పాల్గొన్నారు.*

సేవానిరతికి పురస్కారాలెన్నో.

కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికించిన సమయంలో డాక్టర్ పులిపాటి ప్రసాద్ తెగువ చూపి ప్రజలకు ఆపన్న హస్తం అందించారు. జిల్లా కోర్టులో న్యాయవాదులతో పాటు వందలాది మంది నిరుపేద ప్రజానీకానికి 10 లక్షలను వెచ్చించి నిత్యావసర వస్తువులు, మందులను పంపిణీ చేశారు. అలాగే తమ నర్సింగ్, పారా మెడికల్ కళాశాలల్లో చదువుతున్న 72 మంది నిరుపేద పిల్లలకు వారి ఆర్థిక స్థితిని బట్టి 13 లక్షల మేర ఫీజులను తగ్గించడం, మినహాయించడం ద్వారా తల్లిదండ్రుల మన్ననలు పొందారు.

రాజకీయ అరంగేట్రం చేసిన తొలినాళ్లలో తెలుగుదేశం పార్టీలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్న పులిపాటికి కాంగ్రెస్ సర్కారు పదవి కట్టబెట్టడం సాధారణ విషయమేమీ కాదు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగిన కాలంలో రాష్ట్ర ప్రజల విజ్ఞప్తుల మేరకు మద్యపాన నిషేధాన్ని అమలులోకి తేవాల్సి వచ్చింది. ఇలాంటి గురుతర బాధ్యతను మోసేందుకు వావిలాల గోపాలకృష్ణయ్యను రాష్ట్ర మద్యపాన నిషేధ కమిటీకి చైర్మన్ గా సర్కారు నియమించింది. శ్రీరామమూర్తిని రాష్ట్ర కన్వీనర్ గా ఎంపిక చేయగా ఖమ్మం జిల్లాలో ఈ గురుతర బాధ్యతను మోసే అవకాశం నాడు తెలుగుదేశం పార్టీలో కీలక నేతగా ఉన్న పులిపాటి ప్రసాద్ కు దక్కింది. మద్యపాన నిషేధ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్ గా వ్యవహరించగా పులిపాటి కన్వీనర్ గా బాధ్యతలు చేపట్టడం నాటి రాజకీయాల్లో సంచలనంగా మారింది.

నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా పని చేసిన కాలంలో వినియోగదారుల భద్రతా మండలి రాష్ట్ర డైరెక్టర్గా పని చేసి అత్యుత్తమ ఫలితాలను సాధించిన ఘనత పులిపాటికి దక్కింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి హోదాలో ఉన్న ఎన్టీఆర్ ఈ భద్రతా మండలికి చైర్మన్ గా వ్యవహరించగా నూనూగు మీసాల ప్రాయంలో పులిపాటి డైరెక్టర్ గా వ్యవహరించారు. శాసనసభ స్పీకర్ గా పని చేస్తున్న శ్రీపాద రావు యనమల రామకృష్ణుడుని జిల్లాకు రప్పించి వారి ద్వారా వినియోగదారుల సేవా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించి ప్రతిపక్షాలను సైతం ముక్కున వేలేసునేలా చేసిన ఘనత పులిపాటి సొంతం. అప్పటి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా జడ్జిలను ఈ మహోన్నత కార్యంలో భాగస్వాములను చేసి ప్రజల్లో వస్తు కొనుగోళ్లు, వినియోగం పట్ల అవగాహన కార్యక్రమాలను ఉవ్వెత్తున నిర్వహించారు.

జన జాగృతి పేరిట ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణ కోసం పులిపాటి చేసిన కృషికి అద్భుతమైన, అపారమైన గుర్తింపు లభించింది. పులిపాటి ప్రసాద్ చైర్మన్ గా వనజీవి రామయ్య కన్వీనర్ గా జన జాగృతి పరిరక్షణ కమిటీని నియమించగా నాడు జిల్లాలో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ప్రకృతి ప్రేమికుడు, పద్మశ్రీ వనజీవి రామయ్యతో మూడు దశాబ్దాల కిందటే కలిసి పని చేయడం ఆయన మరిచిపోలేని ఘట్టం. నాడు వనజీవితో కలిసి జిల్లా నలు మూలల్లో ఐదు లక్షల మొక్కలు నాటిన ఘనతకు గుర్తింపుగా "పర్యావరణ పరిరక్షణ విశిష్ట సేవా అవార్డు"ని నాటి ప్రభుత్వం పులిపాటికి బహుకరించించింది. రాష్ట్ర గవర్నర్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఈ అఫీషియల్ అవార్డును అందుకోవడం చరిత్రాత్మకం.*

పులిపాటి టిడిపిలో ఉన్నప్పటికీ ఆయన విద్యా సేవలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం నాడు గొప్ప పురస్కారంతో గౌరవించడం విశేషం. జిల్లా కలెక్టర్ గా నాడు పని చేసిన శశిభూషణ్ కుమార్ చేతుల మీదుగా 2009లో రిపబ్లిక్ డే రోజున "ఉత్తమ ఎడ్యుకేషనలిస్ట్" అవార్డును పులిపాటి అందుకున్నారు.

అలాగే 2019లో నాటి గవర్నర్ తమిళసై చేతుల మీదుగా హైదరాబాద్ బిర్లా ఆడిటోరియంలో "మహాత్మా గాంధీ నేషనల్ అవార్డు"ను ప్రసాద్ దక్కించుకున్నారు. ఆవేదికపై బిజెపి ఎంపీ బంగారు లక్ష్మణ్, ఎమ్మెల్సీ రామచంద్రరావు కూడా ఉన్నారు. 2006 సెప్టెంబర్లో నాటి కాంగ్రెస్ డైనమిక్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలోనే "ఉత్తమ విద్యా సంస్థల అవార్డు"ను పులిపాటికి బహుకరించడం సంచలనం రేపింది. తెలుగుదేశం పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న ఆయనకు కాంగ్రెస్ ముఖ్యమంత్రి అవార్డును బహూకరించడం నిజంగా సంచలనమే మరి. ఉత్తమ విద్యా సేవలకు గుర్తుగా 2008 మేలో నాటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చేతుల మీదుగా ఢిల్లీలో జాతీయ స్థాయి "వాగ్దేవి విద్యా సంస్థల పురస్కారాన్ని" పులిపాటి అందుకున్నారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు రవాణా సౌకర్యాల కోసం సిపిఎం ధర్నా

**ప్రయాణికుల సమస్యలపై ప్రధాన ఆందోళన**

**చర్లపల్లి, సెప్టెంబర్ 25(తెలంగాణ ముచ్చట్లు):**

చర్లపల్లి రైల్వే స్టేషన్ టెర్మినల్‌కు తగిన రవాణా సౌకర్యాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి. సత్యం డిమాండ్ చేశారు. గురువారం మేడ్చల్ జిల్లా సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో టెర్మినల్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జి. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.ధర్నాకు వచ్చిన ప్రసంగంలో పి. సత్యం, సుమారు 480 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ప్రధాన మంత్రి జనవరిలో ప్రారంభించినప్పటికీ, రహదారి కనెక్టివిటీ, ప్రజా రవాణా సౌకర్యాల లేమీ కారణంగా ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైలు టికెట్ ధర కంటే స్టేషన్‌కి చేరుకోవడంలో వ్యక్తిగత ఖర్చు ఎక్కువ అవుతున్నదని స్పష్టపరిచారు. అతను టెర్మినల్ నుండి పలక్‌నామా, లింగంపల్లి, కాచిగూడ, సికింద్రాబాద్, మేడ్చల్




ప్రాంతాలకు ఎంఎంటీఎస్ రైళ్లు నడపాలని వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతానికి ఘట్కేసర్, లింగంపల్లి నుండి ఒక్కో ట్రిప్ మాత్రమే నడపడం, ప్రజా రవాణా సమస్యల కు నిదర్శనమని ఆయన అన్నారు. ఎంఎంటీఎస్ రాకపోకలకు కారణమైన సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైల్వే అధికారులను కోరారు. అలాగే, ప్రయాణికుల రద్దీ పెరుగుతున్నందున బస్సుల సంఖ్యను పెంచి, రైలు సమయాలకు సరిపడేలా ఆర్‌టిసి బస్సులను నడపాలని, మెట్రో రైలు విస్తరణ పనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరగా ప్రారంభించాలని పిలుపునిచ్చారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ కనెక్టివిటీ మెరుగు పడేందుకు రహదారి విస్తరణ అత్యవసరమని ఆయన సూచించారు.ధర్నా కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి, ఎం. వినోద్ భారతీయ రైల్వేను ప్రైవేటు కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం కుట్రపూరితంగా పనిచేస్తోందని ఆరోపించారు. ప్రైవేటీకరణ పేరుతో ఇప్పటి వరకు కొత్త లైన్ నిర్మాణం లేకుండా



పాత లైన్లపైనే ప్రజల సొమ్మును వసూలు చేస్తోందని విమర్శించారు.క్రమంగా, సిపిఎం పార్టీ బృందం రైల్వే అధికారులకు వినతిపత్రం అందజేసింది. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు ఎం. శంకర్, ఎన్. సబితా, సీనియర్ నాయకులు జి.యాదగిరి రావు, శ్రీమన్నారాయణ, సోమయ్య చారి, శరత్, పి. గణేష్, ఎమ్మెస్ రావు, సఫియా సుల్తానా, దుర్గయ్య, జీవీరావు, సిహెచ్. లీలావతి, బి. నరసింగా రావు, డి. ప్రభాకర్, సిహెచ్. అశోక్, మణికంఠ, టి. నరసింహ, ఆదామ్, రవీందర్ రెడ్డి తదితర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్‌లో కోర్ట్ కాంప్లెక్స్ అవసరం

**వేలాదిగా పెండింగ్ కేసులు, ప్రజల ఇబ్బందులు అధికం**

**జవహర్ నగర్, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు) –**

తెలంగాణ రాష్ట్రంలో జిల్లాల మరియు మండలాల విస్తరణతో, ప్రజలకు పరిపాలన సౌకర్యం అందించడానికి అనేక మార్పులు జరిగినప్పటికీ, జవహర్ నగర్‌లో కోర్ట్ సౌకర్యాలు ఇంకా తగ్గిపోతున్నాయి. స్థానిక న్యాయవాదులు, కాలనీ అసోసియేషన్లు, పోలీస్ శాఖ ఈ సమస్యపై దశాబ్దాలు గా వినతి పత్రాలు సమర్పించినప్పటికీ, ప్రత్యేక కోర్ట్ ఏర్పాటు ఇంకా పూర్తి కాలేదు

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి సంవత్సరం సుమారు 1,500-2,000 కేసులు రిజిస్టర్ అవుతున్నాయి. ఈ కేసులన్నీ మేడ్చల్ కోర్ట్‌కి 35-40 కిలోమీటర్ల దూరంలో పరిష్కరించ బడుతున్నాయి. ఒక్కొక్క కేసులో 6-10 మంది సాక్షులు ఉండడం, వారిని కోర్టుకు తీసుకువెళ్ళడం పోలీసులపై భారంగా మారింది. కొన్ని సందర్భాల్లో, సాక్షులు సమయం కోసం వేచి ఉండకపోవడం, తిరిగి రావలసిన పరిస్థితులు సృష్టించడం కూడా తగిన సమస్యగా నిలుస్తోంది.

అదేవిధంగా,జవహర్‌నగర్‌నుండి మేడ్చల్ కోర్ట్‌కు డైరెక్ట్ బస్సులు లేని కారణంగా ప్రజలు అనేక బస్సులు మారుతూ కోర్టుకు చేరుకోవాల్సి వస్తుంది. చిన్నపాటి కేసుల కోసం కూడా మొత్తం రోజు వెళ్ళిపోతుంది, ఇది స్థానికుల సమయాన్ని, పనిని ప్రభావితం చేస్తుంది.ఉప్పల్ కోర్ట్ కాంప్లెక్స్ ఉదాహరణ:ఇలాంటి సమస్యల పరిష్కారానికి, తాజాగా ఏర్పాటు అయిన ఉప్పల్ కోర్ట్ కాంప్లెక్స్ ప్రజలకు న్యాయ సౌకర్యం అందిస్తోంది. ఈ కోర్టు పరిధిలో ఉప్పల్, మేడిపల్లి, ఘట్కేసర్, పోచారం, నాచారం, బోడుప్పల్ పోలీస్ స్టేషన్లు వస్తాయి. ఉప్పల్ కోర్ట్ కాంప్లెక్స్ ఏర్పాటు తరువాత, అక్కడి ప్రాంత ప్రజలకు మునుపటి కంటే న్యాయ సేవలు సులభంగా అందుతున్నాయి.ఇలాంటి పరిష్కారం జవహర్ నగర్ కోసం కూడా అత్యవసరం. జవహర్ నగర్ కోర్ట్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం ద్వారా: వేలాది పెండింగ్ కేసులు వేగంగా పరిష్కరించబడతాయి,

పోలీసుల భారాన్ని తగ్గిస్తుంది, సాక్షులు, ఫిర్యాదుదారులు సౌకర్యవంతంగా కోర్ట్ కార్యాలయాలకు చేరగలరు, స్థానికులు మేడ్చల్ వెళ్లాల్సిన ప్రయాణం తగ్గి సమయం వృథా కాకుండా ఉంటుంది.న్యాయవాది కుర్ర పుణ్యరాజు, జవహర్ నగర్ కోర్ట్ సాధన సమితి తరపున మీడియాకు మాట్లాడుతూ, "జవహర్ నగర్ ప్రజలకు న్యాయ సేవలు అందించడానికి ప్రత్యేక కోర్ట్ ఏర్పాటు అత్య



వసరం. మేము, కాలనీ అసోసియేషన్లు, రాజకీయ నాయకులు, స్థానికులు కలిసి జిల్లా న్యాయమూర్తి మరియు హైకోర్టు రిజిస్ట్రార్ దృష్టికి సమస్యను తీసుకువెళ్తున్నాం. ఈ సమస్య పరిష్కారం కోసం మహా యజ్ఞంలో ప్రజలు, సిబ్బంది, న్యాయవాదులు అందరం భాగమవ్వాలి" అని అన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక


# వరద నీరు ప్రవాహాన్ని నియంత్రించేందుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చర్యలు




**మల్కాజిగిరి, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు):** ఈవాళ భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో మల్కాజిగిరి సర్కిల్, ఓల్డ్ నేరేడ్, మెట్ దర్గా ప్రాంతాల్లో కొన్ని ఇళ్లలో వరద నీరు ప్రవహిస్తున్నట్లు స్థానికులు గుర్తించారు. దీంతో స్థానిక కాలనీవాసుల పిలుపుమేరకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ తో కలిసి వరద ప్రాంతాన్ని గురువారం సందర్శించారు. సందర్శన సమయంలో ఎమ్మెల్యే వెంటనే స్పందిస్తూ వాటర్ వర్క్స్, హైడ్రా, జిహెచ్ఎంసి అధికారులను ప్రదేశానికి రప్పించి సమస్య తీవ్రతను పరిశీలించారు. స్థానికుల ఇబ్బందులను అర్థం చేసుకుని తక్షణమే పరిష్కారం కోసం చర్యలు చేపట్టినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ నవీన్, హైడ్రా విభాగం అధికారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకన్న, స్థానికులు పంజా శ్రీకాంత్ యాదవ్, చేరన్ యాదవ్, మణి యాదవ్, అభిషేక్, రఘు, యశ్వంత్, హేమంత్, నిశాంత్, చింటూ, శ్రీధర్, మహేష్, అరవింద్, ఇంద్ర, దుర్గమ్మ, మంజుల, లలిత తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,"ప్రజల సౌకర్యం మా ప్రధాన లక్ష్యం. వరద నీటి సమస్యను వెంటనే పరిష్కరించేందుకు అన్ని సంబంధిత విభాగాలతో సమన్వయం కొనసాగించాం," అని తెలిపారు.

# అంగన్వాడి టీచర్లు, హెల్పర్స్ అక్రమ అరెస్టును ఖండించాయి




**మేడ్చల్, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు):** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ (సిఐటియ) అధ్యక్షురాలు జి. సునీత నేతృత్వంలో అలియాబాద్, ముడుచింతలపల్లి సెక్టార్‌లో అంగన్వాడి టీచర్లు, హెల్పర్స్ అక్రమంగా అరెస్ట్ చేయబడిన ఘటనను తీవ్రంగా ఖండించారు.యూనియన్ ఈ చర్యను ప్రజా పాలనపై నియంతృత్వ విధానంగా విశ్లేషిస్తూ, ప్రభుత్వాన్ని వెంటనే స్పందించమని డిమాండ్ చేసింది.యూనియన్ ప్రతినిధులు పేర్కొన్నట్లుగా, ప్రీప్రైమరీ మరియు పి.ఎం . శ్రీవిద్య తరగతులను అంగన్వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలనీ, విద్యా బోధన బాధ్యతను అంగన్వాడీ ఉద్యోగులకే ఇవ్వాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలనీ, ఒకే ఆన్లైన్ యాప్ అమలు చేయాలని, 5జి నెట్‌వర్క్‌తో కూడిన మొబైల్ ఫోన్లు అందించాలనీ వారు పునరావృతంగా ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించారని తెలిపారు.ప్రజా సేవలో భాగంగా గతంలో ఇచ్చిన హామీలను కూడా అందజేయకపోవడం, ఎన్నికల ముందు కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం రూ. 18,000/ వేతనం, పి.ఎఫ్ అమలు, ఐ సి డి ఎస్ మంత్రి హామీ ప్రకారం 24 రోజుల సమ్మె వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, 3 నెలల పిఆర్సి, మినీ టీచర్స్ 11 నెలల ఏరియర్స్, రిటైర్మెంట్ అయినవారికి 10 నెలల సి.బి.ఇ బకాయిలు చెల్లించాలనే డిమాండ్లను ప్రభుత్వం ఇంకా పూరించకపోవడం యూనియన్ ఆగ్రహానికి కారణమైందని తెలిపారు.ఇవ్వాల్సి న ఖాళీ పోస్టులను భర్తీ చేయక పోవడం కారణంగా ప్రస్తుత ఉద్యోగుల పని భారం పెరుగుతున్నది. యూనియన్ ప్రభుత్వాన్ని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలోని ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కఠినంగా డిమాండ్ చేసింది.




VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad.
Ph.No. 040-23450466
Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.10326/CMRF-LOC/2025, Dated:23-09-2025

To
The Director,
M/s GOVT ENT HOSPITAL, KOTI, HYDERABAD.

Sir,
Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s GOVT ENT HOSPITAL, KOTI, HYDERABAD towards treatment of individuals-Reg.
Ref:- 1. Letter from the SRI DAMODAR RAJANARSIMHA C , Hon'ble MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE, SCIENCE AND TECHNOLOGY, dt.:19-09-2025
@@@

The Hon'ble Chief Minister desires that the treatment of NANDAMONI REVATHI, C/O BALARAJU, H.NO.9-1/7, WANAPARTHY to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.7,00,000/- (Rupees Seven Lakh Only) to undergo CONGENITAL DEAFNESS.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,
(Vemula Srinivasulu)

Copy to:
SRI DAMODAR RAJANARSIMHA C ,
Hon'ble MINISTER FOR HEALTH, MEDICAL & FAMILY WELFARE, SCIENCE AND TECHNOLOGY
Copy to:
NANDAMONI REVATHI,
C/O BALARAJU,
H.NO.9-1/7, WANAPARTHY

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

- **25 రోజుల్లో రూ. 7 లక్షల ఎల్ ఓ సి మంజూరు**

**వనపర్తి,సెప్టెంబర్25తెలంగాణ ముచ్చట్లు):**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. గత నెల రోజుల క్రితం వనపర్తి పట్టణం రాయిగడ్డలోని నందమోని బాలరాజు కుమార్తె రేవతి వివాహానికి హాజరైన ఎమ్మెల్యే, పెళ్లికూతురి పుట్టుక నుంచి డెఫ్ అండ్ డెం (వినికి, మానవ శ్రవణ సమస్య) బాధితురాలిగా ఉన్నట్లు తెలుసుకున్నారు.
పెళ్లికూతురికి మాట్లాడే అవకాశం లేనందున తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గమనించిన ఎమ్మెల్యే, తన వంతు సహాయంతో ఆమెకు అవసరమైన మిషన్ అందిస్తానని చేశారు. అంతకుముందు, కేవలం నెల రోజులలోనే అత్యాధునిక "కాక్లేర్ ఇంప్లాంట్" కోసం రూ. 7 లక్షల విలువైన ఎల్ ఓ సి మంజూరు చేశారు.
కొత్తగా పెళ్లి చేసుకున్న తన కుమార్తె మౌనంగా ఉన్న కారణంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను కుటుంబ సభ్యులు ప్రతిక్షణం అనుభవిస్తున్న సమయంలో, ఎమ్మెల్యే మేఘా రెడ్డి భగవంతుడిలా మారి ఈ మద్దతు అందించడం వల్ల కుటుంబ సభ్యులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రులు దామోదర రాజనర్సింహ మరియు ఎమ్మెల్యే మేఘారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వనపర్తి సంస్థాన వారసుడిని కలిసిన జిల్లా ఎస్పీ

**వనపర్తి,సెప్టెంబర్25(తెలంగాణ ముచ్చట్లు):**



గురువారం వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, వనపర్తి సంస్థాన వారసుడు శ్రీ రాజా కృష్ణదేవరావు ను నాగవరం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు.
సంస్థాన విశేషాలను తెలియజేసిన రాజా కృష్ణదేవరావు, 450 సంవత్సరాల పాటు సాగిన వనపర్తి సంస్థాన చరిత్ర, పాలనా కాలంలో ప్రజలకు అందించిన వ్యవసాయ, వాణిజ్య, తాగునీటి సౌకర్యాలు, సాహిత్య, సాంస్కృతిక, సాంకేతిక పరిజ్ఞానం తదితర వివరాలను ఎస్పీతో పంచుకున్నారు. అదనంగా, "సూగూరు సిక్క" పేరున వనపర్తి సంస్థానానికి ప్రత్యేక కరెన్సీ ఏర్పాటు చేసి నిజాం రాష్ట్రంలో చెల్లుబాటు అయ్యేలా అనుమతులు ఉండేవని వివరించారు.
ఈ సమావేశంలో వనపర్తి పట్టణ మరియు జిల్లాలోని శాంతి భద్రతల పరిస్థితులను రాజా కృష్ణదేవరావు ఎస్పీని అడిగి తెలుసుకున్నారు. ఏదైనా అవసరమైన సందర్భంలో తమవంతు సహకారం అందిస్తామని రాజా కృష్ణదేవరావు ఎస్పీకి తెలిపారు.
ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అప్పలనాయుడు, వనపర్తి పట్టణ ఎస్సై హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# రాచకొండలో సీనియర్ సిటిజన్స్ కోసం గోల్డెన్ కేర్ కార్యక్రమం ప్రారంభం

**మల్కాజ్గిరి, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు):**

రాచకొండ పోలీస్ కమిషనరేట్ మరియు రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్‌కెఎస్‌సీ) సంయుక్తంగా సీనియర్ సిటిజన్స్ కోసం "గోల్డెన్ కేర్ - మన కోసం శ్రమించిన వారికి మన సంరక్షణ" అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం వృద్ధ పౌరులకు భద్రత, రక్షణ, గౌరవం మరియు సహకారం అందించడమే లక్ష్యం.
రాచకొండ పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు, ఐపీఎస్, మరియు ఆర్‌కెఎస్‌సీ చైర్మన్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం వృద్ధుల కోసం నియమిత పర్యటనలు, సైబర్ భద్రత అవగాహన, ఎస్ఓఎస్ సెటప్, వైద్య మరియు అత్యవసర సహాయం కోసం ఆసుపత్రులతో అనుబంధాలు, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలపై మార్గదర్శనం అందిస్తుంది.కార్యక్రమం ద్వారా వృద్ధులకు ఆర్థిక మోసాల నివేదనలో సహాయం, శారీరక లేదా మానసిక వేధింపుల కేసుల దర్యాప్తు, కోల్పోయిన వస్తువులు లేదా తప్పిపోయిన వ్యక్తులను కనుగొనడంలో సహాయం కూడా అందించబడుతుంది. చట్టపరమైన ఆధారాలు, బిఎన్ఎస్ఎస్ సెక్షన్ 144 మరియు మెయింటెనెన్స్ యాక్ట్ (సెక్షన్లు 4 & 5) ద్వారా వృద్ధులను నిర్లక్ష్యం చేసినవారిపై చర్యలు తీసుకునే వ్యవస్థను అమలు చేస్తారు.వృద్ధులు సహాయం కోసం సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్ - 14567 లేదా రాచకొండ వాట్సాప్ నంబర్ - 8712662111 ద్వారా సంప్రదించవచ్చు. కార్యక్రమంలో వచ్చిన వృద్ధులకు ప్రత్యేక కిట్స్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో డీసీపీ మల్కాజిగిరి పద్మజ, ఎల్బీ నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ ఎస్ఓటి రమణ రెడ్డి, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, ఆర్‌కెఎస్‌సీ జాయింట్ సెక్రటరీ శివ కారడి, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి, సూర్యనారాయణ, ఇతర సీనియర్ అధికారులు, ఆతిథులు, ఆర్‌కెఎస్‌సీ ట్రాఫిక్ మార్షల్స్ పాల్గొన్నారు. రాచకొండ పోలీసులు మరియు ఆర్‌కెఎస్‌సీ ఈ కార్యక్రమం ద్వారా వృద్ధ పౌరుల భద్రత, సహకారం మరియు సమానత్వ సమాజాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉన్నట్లు ధృవీకరించారు. భవిష్యత్తులో గోల్డెన్ కేర్ కార్యక్రమాన్ని మరింత విస్తరించేందుకు నియమిత సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి,సెప్టెంబర్25(తెలంగాణ ముచ్చట్లు):**





వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. పట్టణంలోని టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్‌లో ఐదు మంది యువకులు కలసి ఏర్పాటు చేసిన స్కూటీ విక్రయ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉన్నత విద్య పూర్తిచేసి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నిస్తూనే స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. సమిష్టిగా ఏర్పాటు చేసిన ఈ వ్యాపారం యువకుల భవిష్యత్తుకు దోహదం చేస్తుందని అన్నారు.
తరువాత, ఎంబీ గార్డెన్‌లో జరిగిన మహమ్మద్ అలీ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం చిట్యాల ఫంక్షన్ హాల్‌లో జరిగిన రేవల్లి మండల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాల మనమడి కుమార్తె మౌనిక, అనూప్ కుమార్‌ల డోలారోహణ కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇతరులతో కలిసి హాజరయ్యారు.

# లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం కోసం ఎమ్మెల్యే చర్యలు

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు):**



మల్కాజిగిరి నియోజకవర్గం లోని లోతట్టు ముంపు ప్రాంతాల ప్రజల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం కీలక చర్యలకు శ్రీకారం చుట్టారు.ఎమ్మెల్యే బండ చెరువు పరిసర ప్రాంతాలను పర్యటించి, ఇక్కడి వాస్తవ పరిస్థితులను పరిశీలించారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా ఇళ్లలో ప్రవేశించిన వరద నీటితో ప్రజలు తీవ్ర అసౌకర్యాన్ని ఎదుర్కొంటున్న విషయం ఆయన గమనించారు.కార్యక్రమ వివరాలు: ప్రత్యక్ష పర్యటన: ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్‌లోని ఎన్ఎమ్డీసి కాలనీ రోడ్ నంబర్ 3, 4 ప్రాంతాలను పరిశీలించడం. సంబంధిత శాఖల సమావేశం: ఎస్ఎన్‌డిపి, జిహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యూఎస్ ఎస్‌బి, ఇరిగేషన్, హైడ్రా, ఇంజనీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.సర్వేలు మరియు ప్రతిపాదనలు: భవిష్యత్తులో ముంపు సమస్యలు రాకుండా నీటి ప్రవాహ మార్గాలను సరిచేసే విధంగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశాలు.ప్రజల సమస్యలు తెలుసుకోవడం: స్థానిక నివాసులతో ప్రత్యక్షంగా భేటీ చేసుకుని సమస్యలను వివరంగా తెలుసుకోవడం.పాల్గొన్న అధికారులు: ఎస్ఎన్‌డిపి ఎస్.ఈ శ్రీనివాస్ రెడ్డి, ఈ.ఈ మాధవి లత, డి.ఈ సందీప్, జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్,
డి.ఈ లౌక్య, ఏ.ఈ సత్యలక్ష్మి,
హెచ్.ఎం.డబ్ల్యూఎస్.ఎస్.బి డీజీఎం ఆశ్రిత, ఇరిగేషన్ డి.ఈ శుక్లజ్, హైడ్రా అధికారి చంద్రశేఖర్, స్థానిక నాయకులు, సామాజిక నేతలు మరియు కాలనీవాసులు:బిఆర్ఎస్ సీనియర్ నాయకులు: జె.ఎ.సి వెంకన్న, మురుగేష్, చిన్న యాదవ్, ప్రభాకర్ గౌడ్, ఉస్మాన్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మారుతి ప్రసాద్, బాబురావు, వెంకటేష్, శ్రీధర్
కాలనీవాసులు: పివిఆర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మోహనరావు, కుస్రు, మణిదీప్, సుభాష్, గణేష్, నరసింహ, వెంకట్, గోపీనాథ్, భాగ్యమ్మ, యాదగిరి ఎమ్మెల్యే దృష్టికోణం: ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రకారం, ఈ చర్యల ద్వారా మల్కాజిగిరి లోతట్టు ముంపు ప్రాంతాల్లోని సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగులు వేయబడ్డాయి. వర్షపు కాలంలో ఇళ్లలో నీరు ప్రవేశించడం, రోడ్ల రుద్దం, నీటి నిలువుదల వంటి సమస్యలు భవిష్యత్తులో నివారించబడే అవకాశం ఉంది.ముఖ్య లక్ష్యం:ప్రజల జీవన నాణ్యతను పెంచడం, ముంపు సమస్యలను తొలగించడం, సంబంధిత శాఖలతో సమన్వయం ద్వారా సమగ్ర పరిష్కారాలను అమలు చేయడం ప్రధాన లక్ష్యంగా ఉంది.





# ఇంటూరి భద్రమ్మ దశదిన కర్మలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

## ఇంటూరి శేఖర్ మాతృమూర్తికి నామ ఘన నివాళ్లు

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 25, తెలంగాణ ముచ్చట్లు:**

కూసుమంచి మండలం, గోపాలరావుపేటలో జరిగిన జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ దశదిన కర్మకు గురువారం బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులను నామ పరామర్శించినారు.
ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసి కృష్ణ, బానోతు మంజుల బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు బి రెడ్డి నాగచంద్రారెడ్డి, మల్లిడి వెంకటేశ్వర్లు, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వరప్రసాద్, భాషబోయిన వీరన్న, ఆసిఫ్ పాషా, మరికంటి రేణుబాబు, గొడ్డేటి మాధవరావు, జర్పుల బాలాజీ, బానోతు కిషన్ నాయక్, బజ్జూరి రామిరెడ్డి, మోహన్,కాసాని సైదులు, పడి శాల గోపి, ఉడుగు వెంకటేశ్వర్లు, దాసరి వెంకన్న, బాలకృష్ణ, కొండ సత్యం, కిరణ్ రెడ్డి, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సోషల్ మీడియా బాలకృష్ణ, ఆర్మీ రవి, మాదాసు ఆదాం తో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు హాజరై భద్రమ్మకు ఘన నివాళ్లు అర్పించారు.

# అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అక్రమ అరెస్టు ఘాటు ఖండన సిఐటీయు





**మల్కాజ్గిరి, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ (సిఐటీయు) కార్యదర్శి బి. శోభారాణి మల్కాజ్గిరి, మేడ్చల్, రామంతపూర్, కుత్బుల్లాపూర్, దిండిగల్ లోని అంగన్వాడీ కేంద్రాల టీచర్స్ మరియు హెల్పర్స్ ను చలో సెక్రటేరియట్ ఉద్యమంలో పాల్గొన్నందుకు అక్రమంగా అరెస్టు చేసిన పరిస్థితిని ఘాటుగా ఖండించారు.యూనియన్ అధికారులు ప్రకారం, అంగన్వాడీ ఉద్యోగులు ప్రీప్రైమరీ, పి.ఎం . శ్రీవిద్య వంటి విద్యా కార్యక్రమాలను నిర్వహించడానికి వారి విద్యా బాధ్యతను అందుకోవాలని, ఎఫ్ఆర్ఎస్ వ్యవస్థను రద్దు చేయాలని, ఒకే ఆన్లైన్ యాప్ ద్వారా సౌకర్యం కల్పించాలని, 5జి నెట్‌వర్క్ సౌకర్యంతో మొబైల్ ఫోన్లు ఇవ్వాలని పలు వినతిపత్రాల ద్వారా ప్రభుత్వానికి కోరినప్పటికీ, ఇప్పటివరకు చర్యలు తీసుకోవడం లేదు.అందులో, ఎన్నికల ముందు కాంగ్రెస్ మేనిఫెస్టో ప్రకారం రూ. 18,000/ వేతనం, పిఎఫ్ అమలు, ఐసిడిఎస్ మంత్రికి హామీ ప్రకారం 24 రోజుల సమ్మె వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ జి.ఓ. 8 సవరణలు, పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్, 3 నెలల పిఆర్సి, మినీ టీచర్స్ 11 నెలల ఏరియర్స్, రిటైర్మెంట్ అయినవారికి 10 నెలల సిబిఈ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లాలోని ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయకపోవడం వల్ల ఉద్యోగుల పని భారం పెరిగినట్లు యూనియన్ హెచ్చరించింది. ప్రభుత్వానికి వెంటనే సమస్యలను పరిష్కరించమని తగిన డిమాండ్ చేశారు. యూనియన్ కార్యదర్శి బి. శోభారాణి మాట్లాడుతూ, "ప్రజా పాలన అని చెప్పుకుంటున్నా, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యలను పట్టించుకోవడం లో ప్రభుత్వం విఫలమైంది.

తెలంగాణ TELANGANA MUCHATLU
ముచ్చట్లు
ఎడిటర్: బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక




# నేనున్నాను అని... మాజీ ఎంపీ నామ భరోసా

## పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 25, తెలంగాణ ముచ్చట్లు;** బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలోని ఖమ్మం అసెంబ్లీ, పాలేరు నియోజకవర్గాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు కుటుంబాలను పరామర్శించిన నామ పదవి వున్నా లేకున్నా మీకు నేనున్నాను అనే భరోసా కల్పించారు. అందులో భాగంగా కూసుమంచి మండలం, గోపాలరావుపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాతృమూర్తి భద్రమ్మ దశదిన కర్మకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, రాజ్య సభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, చంద్రావతి తో కలిసి హాజరై భద్రమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం శేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్జెసి కృష్ణ, బానోతు మంజుల బిఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు బిరెడ్డి నాగచంద్రారెడ్డి, మల్లిడి వెంకటేశ్వర్లు, బెల్లం వేణుగోపాల్, ఉన్నం బ్రహ్మయ్య, వరప్రసాద్, భాషబోయిన వీరన్న, ఆసిఫ్ పాషా, మరికంటి రేణుబాబు, గొడ్డేటి మాధవరావు, జర్పుల బాలాజీ, బానోతు కిషన్ నాయక్, బజ్జూరి రామిరెడ్డి, మోహన్, కాసాని సైదులు, పడి శాల గోపి, ఉడుగు వెంకటేశ్వర్లు, దాసరి వెంకన్న, బాలకృష్ణ, కొండ సత్యం, కిరణ్ రెడ్డి, రేగళ్ల కృష్ణ ప్రసాద్, సోషల్ మీడియా బాలకృష్ణ, ఆర్మీ రవి, మాదాసు ఆదాం తో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు హాజరై భద్రమ్మ కు ఘన నివాళ్లు అర్పించారు. తర్వాత సింగరేణి మండలం సీతారాంపురం వాసి మన్నేటి జనార్దన్ మృతి చెందారు. ఈ సందర్భంగా ఖమ్మం కార్పొరేషన్ రాపర్తి నగర్‌లోని ఆయన కుమారుడు మన్నేటి నాగేశ్వరరావు స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి తండ్రి మృతి పట్ల నామ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బెల్లంకొండ శ్రీనివాస్, కొడగంటి ఆంజనేయులు, మాటి రవి, కే ప్రమోద్, వైబాలాజీ, సంపత్, ఎస్ కృష్ణ కే పూర్ణ, రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తర్వాత ఖమ్మం మమత రోడ్ ఇటీవల మృతి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు దొంగల కోటయ్య స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. వారి కుమారుడు, సీపీఎం పార్టీ ఖానాపురం హవేలీ కార్యదర్శి తిరుపతిరావు మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రజల కోసం కోటయ్య చేసిన సేవలను, తన సిద్ధాంతం పట్ల ఆయన చూపిన కట్టుబాటును నామ కొనియాడారు. నామ తో పాటు బిఆర్ఎస్ నాయకులు కనకమేడల సత్యనారాయణ మోరంపూడి ప్రసాద్, గొడ్డేటి మాధవరావు, బాణాల వెంకటేశ్వర్లు, వాకదాని కోటేశ్వరరావు, భూక్య జ్యోతి, చిత్తారు ఇందుమతి, సిపిఎం నాయకులు గాలి వెంకటాద్రి, జట్ల ఆనందరావు, కత్తుల అమరావతి, గాలి అంజయ్య, ధనియాకుల నాగేశ్వరరావు, కోరిన్ని వెంకటేశ్వరరావు, తోట నాగరాజు, పందుల నాగమణి, తిప్పర్తి నరసింహారావు, నర్వనేని పురుషోత్తమరావు, పోతురాజు వెంకటి, పిన్నింటి శ్రీనివాసరావు, రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఆ తర్వాత సింగరేణి విశ్రాంతి ఉద్యోగి గడిపూడి సుధాకర్ భార్య జమున రాణి మృతి పట్ల గొల్లగూడెం రోడ్‌లోని వారి స్వగృహానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు. అదే విధంగా ఐదవ డివిజన్‌లో టీడీపీ సీనియర్ నాయకుడు కోయ శ్రీనివాసరావు మృతి పట్ల ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నాలుగో డివిజన్ కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, నాయకులు కోలేటి రాధాకృష్ణ, తొట్టె కొమరయ్య, పంతంగి వెంకటేశ్వర్లు, కొండపర్తి వెంకటేశ్వర్లు, కిషన్ నాయక్, యల్లంపల్లి హనుమంతరావు, పైడిపల్లి మహేష్ బిల్లగిరి వెంకటేశ్వర్లు, పెంట్యాల వెంకయ్య పాల్గొన్నారు. అనంతరం

రఘునాథపాలెం క్రాస్ రోడ్ ప్రగతి ప్రైడ్ అపార్ట్‌మెంట్ వాసి సిరిపురపు వెంకటనరసయ్య మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను నామ పరామర్శించారు.




# రాబోయే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

## బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ అభివృద్ధి – మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 25, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం కార్పొరేషన్, మమతా హాస్పిటల్ ప్రాంగణం లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కార్యాలయంలో రాబోయే స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం గురువారం నాడు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నేతృత్వంలో

టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఖమ్మం నగరం, రఘునాథపాలెం మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్, గ్రామాలపై తనకు పూర్తి అవగాహన ఉందని, ప్రతి గల్లీ తిరిగానని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పువ్వాడ అజయ్ నేతృత్వంలో ఖమ్మం అసెంబ్లీ అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రఘునాథపాలెం మండలానికి జిల్లాలోనే అత్యధిక రోడ్లు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్రంలోనే ఖమ్మంకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి సాధ్యమైందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, తిరిగి బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చేలా ప్రతి నాయకుడు, కార్యకర్త శ్రమించాలని నామ పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ప్రతి ఓటరింటికీ వెళ్లి కెసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, పువ్వాడ అజయ్ మంత్రి గా చేసిన కృషి, తాను ఎంపీగా సాధించిన అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ప్రస్తుత ప్రభుత్వం రెండో ఏడాదికి చేరుకుంటున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలు అమలు కాలేదని, ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడం ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు బాధ్యత అని ఆయన అన్నారు. గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో జరిగిన పొరపాటు మరలా జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి దేశంలోని ఏ రాష్ట్రంలో జరగలేదన్నారు. రైతుల సమస్యల విషయంలో కెసిఆర్ హయాంలో ఎప్పుడూ యూరియా కొరత రాకుండా చూసుకున్నారని, కరోనా తర్వాత కేసీఆర్ సూచన మేరకు పార్లమెంటులో తెలంగాణ వాణిని వినిపించి యూరియా కొరత లేకుండా రైలు వ్యాగన్ల ద్వారా యూరియా ను రాష్ట్రానికి తెప్పించారని వివరించారు. రైతుల కోసం నాడు గోడౌన్ సామర్థ్యం పెంచి, ఎరువుల నిల్వలను అందుబాటులో ఉంచిన బిఆర్ఎస్ ప్రభుత్వ తీరును తెలియజేశారు. ఇటీవల సోషల్ మీడియాలో ప్రజలే ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నారని ఇది ప్రభుత్వ పని తీరుకు అద్దం పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ చైర్మన్ అర్జెసీ కృష్ణ, టేకులపల్లి సొసైటీ చైర్మన్ బీరెడ్డి నాగచంద్ర రెడ్డి, మాజీ జిల్లా గ్రంధాలయం చైర్మన్ ఖమర్, బిఆర్ఎస్ మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బుల్, మండల అధ్యక్షులు వీరు నాయక్, మాజీ వైస్ ఎంపిపి గుత్తా రవి, నాయకులు మెంతుల శ్రీశైలం, అమరగాని వెంకన్న, హరిప్రసాద్, లక్ష్మణ్ నాయక్ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జై దుర్గా భవానీ యూత్ అసోసియేషన్ దేవి నవరాత్రి ఉత్సవాలు

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**చర్లపల్లి, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు):** ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చర్లపల్లి డివిజన్, కుషాయిగూడ పరిధిలోని ఎంఆర్ఆర్ కాలనీలో నిర్వహించిన జై దుర్గా భవానీ యూత్ అసోసియేషన్ దేవి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేకంగా హాజరయ్యారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలో దుర్గామాత అన్నపూర్ణాదేవి అమ్మవారిని దర్శనమిచ్చి, ఉత్సవానికి ఆశీర్వాదాలు తెలిపారు. ఆయన ఈ సందర్భంలో మాట్లాడుతూ, "అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి. యువకులు నియమనిష్టలతో అమ్మవారి మాలను ధరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం ఆనందదాయకం" అని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెంట్ కార్పొరేటర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేష్ గౌడ్, సీసీఎస్ కాలనీల అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, యూత్ ఆర్గనైజర్ శకత్ విజయ్ కుమార్ మరియు మరికొందరు ప్రత్యేక అతిధులు పాల్గొన్నారు.




# సీనియర్ సిటిజన్లకు అండగా "గోల్డెన్ కేర్" కార్యక్రమం

**కుషాయిగూడ, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు):** సమాజానికి ఎన్నో ఏళ్ల పాటు కృషి చేసి, మన కోసం శ్రమించిన పెద్దలను గౌరవించడమే లక్ష్యంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్ ప్రత్యేకంగా చేపట్టిన "గోల్డెన్ కేర్" కార్యక్రమం కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం నిర్వహించారు. రాచకొండ సీపీ ఆదేశాల మేరకు రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. "మనల్ని పట్టించుకునే వారిని జాగ్రత్తగా చూసుకోండి" అనే భావనతో ముందుకు సాగుతున్న ఈ కార్యక్రమంలో ఆర్థికంగా వెనుకబడిన వృద్ధులకు ఓల్డ్ ఏజ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ వెంకట్ రెడ్డి, సిఐ భాస్కర్ రెడ్డి తో పాటు కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక వృద్ధులు పోలీసుల నుండి అందిన సహాయంపై సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వృద్ధులు సమాజానికి ఆదర్శమని, వారిని ఆదుకోవడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని, భవిష్యత్తు లో సీనియర్ సిటిజన్ల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. సమాజం లో వృద్ధులను గౌరవించడం, వారిని నిర్లక్ష్యం చేయకుండా చూసుకోవడం కోసం ఈ కార్యక్రమం ఒక ప్రత్యేక వేదికగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

# కీర్తి పురస్కారం అందుకున్న వురిమళ్ల సునంద




**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 25, తెలంగాణ ముచ్చట్లు:** ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద తెలుగు యూనివర్సిటీ ప్రకటించిన కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లోని నందమూరి తారక రామారావు కళామందిరంలో ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షతన బుధవారం సాయంత్రం జరిగిన పురస్కారాల ప్రదానోత్సవ సభలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు, పట్టణ పర్యావరణ ప్రాంతీయ అధ్యయన కేంద్రం పూర్వ సంచాలకులు ఎస్.భూపతిరావు, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదాత భైరగోని శ్రీనివాస్ గౌడ్, అసిస్టెంట్ డైరెక్టర్ విస్తరణ సేవా విభాగం రింగు రామమూర్తి చేతుల మీదుగా సునంద కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ విభాగంలో సునందకు పురస్కారం ప్రకటించారు. ఇటీవలనే భద్రాది జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు అందుకున్నారు.

# వైభవంగా శరన్నవరాత్రోత్సవాలు – అమ్మవారిని దర్శించిన మాజీ ఎంపీ నామ



## శ్రీ రాజరాజేశ్వరి దేవి అవతారంలో అమ్మవారిని దర్శించిన మాజీ ఎంపీ నామ

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 25, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం కార్పోరేషన్, గుట్టల బజార్‌లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవ్యాలయములో 49వ శరన్నవరాత్రోత్సవముల నాల్గవ రోజు ఉత్సవాలు గురువారం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి ఆలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు.

దేవ్యాలయ పాలకవర్గ ఆహ్వానం మేరకు బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు దేవ్యాలయ అధ్యక్షులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు, ఆలయ అర్చకులు నామకు ఘనస్వాగతం పలికారు.

అమ్మవారి దర్శనానంతరం అర్చకులు నామకు గోత్ర నామాలతో ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు నామ తెలిపారు. ఈ కార్యక్రమంలో నామ వెంట దేవ్యాలయ పాలకవర్గ సభ్యులు నాయకులు కనకమేడల సత్యనారాయణ, గొడ్డేటి మాధవరావు, యువత రేగళ్ల కృష్ణప్రసాద్, మందడపు మహేష్ తదితరులు ఉన్నారు.

# శ్రీ ఆదర్శలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 25, తెలంగాణ ముచ్చట్లు;** చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయనీలు బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించారు. బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ ఆట, పాటలతో ఆలరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీతయ్య కు నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 25, తెలంగాణ ముచ్చట్లు:** నాగులవంచ గ్రామంలోని సీనియర్ నాయకులు వంకాయలపాటి సీతయ్య అకాల మరణానికి చింతిస్తూ వారికి భౌతికాయాన్ని నివాళులర్పిస్తున్న మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు సీతయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు మంకెన రమేష్, మండల్ నాయకులు గురజాల హనుమంతరావు బొడ్డు వెంకట రామయ్య గడ్డం శీను వంకాయలపాటి లచ్చయ్య వంకాయలపాటి సత్యనారాయణ కొమ్మినేని వెంకటేశ్వర్లు వీరబాబు షేక్ మదర్ గోగుల నరసరావు లాయర్ లక్ష్మీనారాయణ పర్సగాని కొండలు ముప్పిడి వెంకన్న గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 25, తెలంగాణ ముచ్చట్లు;** అంబటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో నేరడ గ్రామానికి చెందిన హుస్సేన్ మియా 60 వేల రూపాయలు చెక్కు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకులు షేక్ అఫ్జల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చిన్నప్ప గ్రామ కాంగ్రెస్ నాయకులు షేక్ సుభాని మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ యూసుఫ్ మియా బీసీ సెల్ అధ్యక్షులు పులిపాటి ఎర్రబాబు గ్రామ ఉపాధ్యక్షుడు జి ముత్తయ్య షేక్ నజీర్ షేక్ ఇస్మాయిల్ పులిపాటి బచ్చయ్య పులిపాటి ఉమేష్ పులిపాటి రవి షేక్ మదర్ షేక్ బాబా తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరస్థుడిని అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 25, తెలంగాణ ముచ్చట్లు;** ఖమ్మం నగరంకు చెందిన ఒక రిటైర్డ్ ఉద్యోగి బ్యాంక్ అకౌంటు ల నుండి అతనికి తెలియకుండా మొత్తం 11.49 లక్షలు కాజేసిన కేసులో గతంలో అట్టి డబ్బులు జమ అయిన మ్యూల్ బ్యాంక్ అకౌంటు హోల్డర్ లను అరెస్ట్ చేయనైనది. ప్రస్తుతం అట్టి మ్యూల్ అకౌంట్లను సేకరించి అట్టి అకౌంటు లను సైబర్ ఫ్రాడ్ స్టర్ లకు/బెట్టింగ్ యాప్ లకు సప్లయ్ చేసిన ఏజెంట్ అయిన రంగారెడ్డి జిల్లాకు చెందిన కావలి శ్రీనివాస్, వయస్సు: 40 సవత్సరములు అనే నేరస్థుడిని ఈరోజు అతని స్వగ్రామం అయిన శంకరపల్లె లో అరెస్ట్ చేసి ఖమ్మం నకు తీసుకవచ్చి అతడిని ఖమ్మం సైబర్ క్రైమ్ కోర్టులో హాజరుపరిచి, రిమాండ్ కి తరలించారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైమ్ డి. ఎస్పీ, సి హెచ్ ఆర్ వి ఫణిందర్ ని మరియు అట్టి టాస్క్ లో పాల్గొన్న ఎస్సైలు రంజిత్ కుమార్ మరియు విజయకుమార్ లను, కానిస్టేబుల్స్ కృష్ణా రావు మరియు ఉదయ భాను మూర్తి లను మరియు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఐపీఎస్ అభినందించారు.

## తరచుగా గొడవలకు పాల్పడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న వ్యక్తి అరెస్టు రిమాండ్ కు తరలింపు

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 25, తెలంగాణ ముచ్చట్లు:** ఖమ్మం రమణ గుట్టకు చెందిన సంకినేని మహేష్ అను వ్యక్తి తరచుగా గొడవలకు పాల్పడుతూ ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నాడు. అదే క్రమంలో 22.09.25న వికలాంగుల కాలనీ నందు పాత గొడవలను మనసులో పెట్టుకొని ప్రభాకర్ అనే వ్యక్తిని మహేష్ మరియు అతని స్నేహితులు కలిసి దాడి చేసి కొట్టడం జరిగింది. ఇవే కాకుండా మహేష్ పై ఇప్పటివరకు ఏడు కేసులలో నిందితుడిగా ఉన్నాడు. అతన్ని ఆర్గనైజ్డ్ క్రిమినల్ కింద అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. అతనిపై రౌడీషీట్ కూడా తెరవబడుతుంది. యువతకు హెచ్చరిక.... అనవసరమైన గొడవలలో తలదూర్చి శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతుంది.



## హలో లంబాడి... చలో మానుకోట

### లంబాడీల ఆత్మగౌరవ సభకు కాకతీయ యూనివర్సిటీ పూర్తి మద్దతు

**హనుమకొండ, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు):** మహబూబాబాద్‌లో 28వ తేదీన జరగబోయే లంబాడీల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని కాకతీయ యూనివర్సిటీ లంబాడి రిజర్వేషన్ ప్రొటెక్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ విద్యార్థి నాయకులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా స్టేట్ కన్వీనర్లు డా. రాజు నాయక్, వినోద్ లోక్ నాయక్‌లు మాట్లాడుతూ, స్వార్థపూరిత నాయకులు చేస్తున్న కుట్రలకు లొంగకుండా, గిరిజన సమాజంలో చిచ్చు రేపే ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. లంబాడీలు ఈ దేశ మూలవాసులని తెలియజేస్తూ, ఆత్మగౌరవ రక్షణ కోసం ఐక్యంగా నిలవాలని సూచించారు. కాకతీయ యూనివర్సిటీ ఎల్ఆర్పీ,జేఏసీ కన్వీనర్లు మాలోత్ వెంకట్ నాయక్, రమేష్ నాయక్‌లు మాట్లాడుతూ, లంబాడి విద్యార్థులు అధిక సంఖ్యలో సభకు హాజరై ఐక్యత చాటాలని కోరారు. వరంగల్ ఉమ్మడి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లంబాడీలు సొంత ఖర్చులతో మానుకోటకు తరలివెళ్లి సభను ఘన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు డా. వెంకటేశ్వర్లు, నాగరాజు, అశోక్, ఆలోజి, లీలా ప్రసాద్, గణేష్, సందీప్, కళ్యాణ్, సుధీర్, తిరుపతి, నరేష్, నెహ్రూ, వీరేందర్, రాకేష్, వెంకట్, అనిల్, యాకూబ్, చరణ్ నాయక్, అఖిల్, సుమన్, స్నేహ, నవ్య, భరత్, శ్రీనివాస్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





## ఈసిఐఎల్ సంస్థలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఏ.ఎస్.రావు నగర్, సెప్టెంబర్ 25 (తెలంగాణ ముచ్చట్లు):** ఎలక్ట్రానిక్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసిఐఎల్) ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సాంప్రదాయ ఆట పాటలతో మహిళలు ఆనందంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన డైరెక్టర్ (టి) డాక్టర్ అనీష్ కుమార్ శర్మ, డైరెక్టర్ (ఎఫ్) పీకే చక్రబోర్టీ పూజా కార్యక్రమంలో పాల్గొని, బతుకమ్మ చుట్టూ మహిళలతో కలిసి నృత్యం చేశారు. వారు మాట్లాడుతూ, "బతుకమ్మ పండుగ ఆడపడుచుల పండుగ. ప్రకృతిని ప్రేమించే పండుగగా తెలంగాణ సాంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ పండుగలో తొమ్మిది రోజుల పాటు ఆడబిడ్డలు ఉత్సాహంగా పాల్గొంటారు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈసిఓఏ సెక్రటరీ ఎమ్. యోహాను, ఈసీఎంఎస్ జనరల్ సెక్రటరీ సి.హెచ్. సుధీర్, ఈసిఓఏ లేడీ సెక్రటరీ ఎమ్. శాలిని, ఈసీఎంఎస్ లేడీ సెక్రటరీ కె. శారద బాయితో పాటు బతుకమ్మ కమిటీ సభ్యులు, మహిళలు, ఉద్యోగులు పాల్గొని వేడుకను మరింత ఉత్సాహవంతం చేశారు.పూల రాశుల మధ్య పాటలు, నృత్యాలతో ఈసిఐఎల్ ప్రాంగణం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.





## పోలీస్ కుటుంబాలకు ఉచిత ఈ ఎన్ టి వైద్య పరిక్షలు

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 25, తెలంగాణ ముచ్చట్లు:** ప్రవీణ్ ఈ ఎన్ టి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెవి, ముక్కు, గొంతు పరిక్షల ఉచిత వైద్య శిబిరాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు. పోలీస్ కమిషనర్ సూచనల మేరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గురువారం వంద మంది పోలీస్ కుటుంబ సభ్యులు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ సిబ్బందికి కోసం ఇ న్ టి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిత్యం విధి నిర్వహణలో వుండే పోలీస్ సిబ్బందికి తమ చెవి, ముక్కు, గొంతు వంటి చిన్న సమస్యలను కూడా నిర్లక్ష్యం చేయకుండా
వైద్య నిపుణుల సలహా, సూచనలతో ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవార్చుకోవాలని అన్నారు. సమస్యలతో బాధపడుతున్న వారు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా & అర్డర్ ప్రసాద్ రావు,అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, విజయబాబు,ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్, ఇన్స్పెక్టర్ మోహన్ బాబు, ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సాంబశివరావు, నాగుల్ మీరా, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ వేణు మాధవ్ తదితరులు పాల్గొన్నారు.





## గొల్ల బుద్ధారం తండాలో ఉత్సాహంగా తీజ్ నిమజ్జనం

**భూపాలపల్లి,సెప్టెంబర్25 (తెలంగాణ ముచ్చట్లు):** భూపాలపల్లి జిల్లా గొల్ల బుద్ధారం పెద్దతండాలో తీజ్ పండుగ తొమ్మిది రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. రాష్ట్రస్థాయి, జాతీయస్థాయిలో గోర్ బంజారా సమాజం అత్యంత పవిత్రంగా భావించే ఈ పండుగను తీజ్ ఉత్సాహ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. చివరి రోజు జరిగిన నిమజ్జనం కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు. వర్షం కురుస్తున్నా ఆటపాటలతో బుట్టలను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు, వందలాది గ్రామస్తులు పాల్గొన్నారు. తీజ్ ఉత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన పెద్దమనుషులందరికీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# మాకు న్యాయం చేయండి

**రోడ్డు ప్రమాదం సమయంలో బంగారం నగలు మాయం చేశారు**

**పోలీసుల నిర్లక్ష్యమే నష్టానికి కారణం..?**

**విలేకరుల సమావేశంలో బాధితురాలు ఇంటూరి ధనలక్ష్మి**




**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 25 , తెలంగాణ ముచ్చట్లు;**

టూ వీలర్ పై వెళ్తున్న నన్ను, బోడేపుడి నరేష్ ను కారుతో ఢీకొట్టి, మాకు తీవ్ర గాయాలైన ఘటనలో కేసు నమోదైనప్పటికీ తిరిగి కేసు క్లోజ్ చేయడం వల్ల మాకు న్యాయం జరగలేదని, ఇంటూరి ధనలక్ష్మి ఆరోపించారు.
ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇంటూరి ధనలక్ష్మి మాట్లాడుతూ... అక్టోబర్ 14, 2022న వైరా బ్రిడ్జి పై టూ వీలర్ తో వెళ్తున్న మమ్మల్ని వెనుకనుంచి కారు ఢీ కొట్టి యాక్సిడెంట్ జరగడం వలన మూడు దంతాలు ఊడిపోయి కాలు ఫ్యాక్చర్ అయి, తలలో రక్తం గడ్డకట్టి స్పృహలో లేని మమ్ములను అంబులెన్స్ డ్రైవర్ ప్రభుత్వ ఆసుపత్రికి కాకుండా ప్రయివేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లాడని, మా బ్యాగులో ఉన్న డబ్బులు, బంగారు వస్తువులు పోయాయని, అంబులెన్స్ డ్రైవర్ పై అనుమానం వ్యక్తం చేశారు. వైద్యం చేయించుకోవడానికి రూ. 5లక్షలు ఖర్చు అయ్యాయని తెలిపారు. వైరా పోలీసులు యాక్సిడెంట్ చేసిన కారును గుర్తించలేదని, పట్టించుకోకుండా మాకు అన్యాయం చేశారని ఆరోపించారు. పూర్తి స్థాయిలో విచారణ జరిపి, న్యాయం చేయాలని వేడుకుంది.
యాక్సిడెంట్ చేసిన కారులోని ఓ మహిళ అంబులెన్స్లో హాస్పటల్ వరకు వచ్చిందని, మా బ్యాగులు వస్తువులు అన్నీ కూడా అంబులెన్స్ డ్రైవర్, అంబులెన్స్ లో వచ్చిన మహిళ వద్ద ఉన్నాయని, వాటికి సంబంధించిన సిసి ఫుటేజ్ లో కనిపిస్తున్న కూడా పోలీసులు వారిని గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు లక్షల వరకు ఖర్చు అయిందని బంగారం నగలు పోయి నష్టానికి గురయ్యామని, కేసును దర్యాప్తు చేయాల్సిన పోలీసులు ఆ కేసును నీరు కార్చి క్లోజ్ చేయటం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసుల నిర్లక్ష్యం వల్ల తనకు అన్యాయం ఎదురైందని, ఈ కేసులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బంగారం నగలు చోరీ చేసిన అంబులెన్స్ డ్రైవర్ పై అదేవిధంగా అంబులెన్స్ లో వచ్చిన మహిళపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమకు న్యాయం జరిగేవరకు ఎంతవరకు అయినా పోరాడుతామని అన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక





## కల్లూరు జూనియర్ కళాశాలకు

# హాస్టల్ మంజూరు చేస్తాం...

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ**

**కల్లూరు మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు**

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 25 తెలంగాణ ముచ్చట్లు;** కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కల్లూరు మండలంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేసారు. కల్లూరు మున్సిపాలిటీ ప్రాంతంలో మైనారిటీ సంక్షేమ శాఖచే రూ. 75 లక్షలతో నిర్మించిన షాదీఖాన భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు యూనిఫామ్, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని విద్యార్థులకు యూనిఫామ్, నోట్ పుస్తకాల పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... కల్లూరు జూనియర్ కళాశాలకు 3.5 కిలో మీటర్ల దూరంలో ఉన్న నారాయణపురం అనే కు గ్రామంలో పుట్టిన తాను, ఇదే కళాశాలలో విద్యార్థిగా చదువుకున్నానని తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

10వ తరగతి తర్వాత ఇంటర్ లో చదివేందుకు సైకిల్ మీద కళాశాలకు వస్తూ ఇంటర్ పూర్తి చేయడం జరిగిందని అన్నారు. గతంతో పోలిస్తే నేడు విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో ఉన్న కుటుంబాలలో 90 శాతం వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన వారై ఉంటారని అన్నారు.

తల్లిదండ్రుల తాపత్రయం, కష్టం పిల్లలు అర్థం చేసుకుంటే జీవితంలో రాణించే ఆస్కారం ఉంటుందని అన్నారు. జీవితంలో మనం తల్లిదండ్రులు, టీచర్స్, ప్రాంతానికి మంచి పేరు తీసుకునిరావడమే లక్ష్యంగా విద్యార్థులు కష్టపడాలని సూచించారు.

సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే సొంత ట్రస్ట్ ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. విద్యా శాఖలో పెను మార్పులు తీసుకుని వస్తున్నామని, సీఎం స్వయంగా విద్యాశాఖ తన వద్ద ఉంచుకొని ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు.

ఆర్థిక వ్యవస్థ సహకరించక పోయినా గురుకులాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్స్ చార్జీలు 200 శాతం పెంచడం జరిగిందని, అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్లతో యంగ్ ఇండియా గురుకులాల నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, 75 నుంచి 80 కోట్లతో ఏ.టి.సి. సెంటర్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను విద్యాశాఖ క్రింద చేపట్టామని అన్నారు.

కల్లూరు జూనియర్ కళాశాలకు హాస్టల్ మంజూరు చేస్తామని, డిజిటల్ తరగతులకు మెటీరియల్ మంజూరు చేస్తామని మంత్రి అన్నారు. రాబోయే కొద్ది రోజులలో శాశ్వత హాస్టల్ భవనానికి శంకుస్థాపన చేస్తామని అన్నారు.

అనంతరం కల్లూరు లో 75 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న అంబేద్కర్ లైబ్రరీ భవనం, రీడింగ్ రూం నిర్మాణ పనులకు మంత్రివర్యులు శంకుస్థాపన చేశారు. కల్లూరు మార్కెట్ యార్డ్ లో బతుకమ్మ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు.


ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, పీఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్, కల్లూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ దేవి, కల్లూరు మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్, తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎంపిడివో చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# తమన్ మెరుపులకిది తొలి అడుగు

ఓజి విషయంలో పవన్ కళ్యాణ్, సుజిత్ మీద అభిమానులకు ఎంత నమ్మకం ఉందో అంతే కాన్ఫిడెన్స్ సంగీత దర్శకుడు తమన్ మీద కూడా చూపిస్తున్నారు. నిజానికి తమన్ కొంత కాలంగా ఫామ్ లో లేడు. 'డాకు మహారాజ్' బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కి ప్రశంసలు వచ్చాయి కానీ పాటలు ఆశించిన స్థాయిలో వెళ్ళలేదు. ఆది పినిశెట్టి 'శబ్దం'ని ఎవరూ పట్టించుకోలేదు. 'మ్యాడ్ స్క్వేర్' కి ఇచ్చిన బీజీఎమ్ మెరుపులు అంతంత మాత్రమే. ఇక 'గేమ్ ఛేంజర్' గురించి చెప్పనక్కర్లేదు. తమన్ వైపు నుంచి పూర్తి కష్టం కనిపించింది కానీ కంటెంట్ లోపం వల్ల ఒక డిజాస్టర్ ఖాతాలో పడిరది. ఇదంతా 2025లో జరిగిన స్టోరీ. ఇప్పుడు తమన్ కంబ్యాక్ కోసం మ్యూజిక్ లవర్స్ ఎదురు చూస్తున్నారు. 'ఓజి'కి జపాన్ ఫ్లేవర్ లో కంపోజ్ చేసిన సాంగ్స్, స్కోర్ ఇప్పటికే వైరల్ అయ్యాయి. యూనిట్ నుంచి వినిపిస్తున్న సమాచారం ప్రకారం ఈసారి పవన్ కోసం తమన్ డబుల్ డ్యూటీ చేశాడట. ముఖ్యంగా సెకండాఫ్ లో చివరి నలభై అయిదు నిముషాలు సుజిత్ తో కలిసి ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తాడని ఆ స్థాయిలో కంపోజింగ్ ఉందని అంటున్నారు. గాడ్ ఫాదర్ లాంటి యావరేజ్ మూవీలోనే చిరంజీవికి అదిరిపోయే స్కోర్ ఇచ్చిన తమన్ ఇప్పుడు పవన్ కు ఎలాంటి సంగీతం ఇచ్చి ఉంటాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రాబోయే మూడు నాలుగు నెలలు తమన్ డామినేషన్ కనిపించనుంది. సిద్ధూ జొన్నలగడ్డ 'తెలుసు కదా' పాటలు యూత్ ని బాగా ఆకట్టుకున్నాయి. చార్ట్ బస్టర్ కావడం ఖాయమని టీమ్ ధీమాగా ఉంది. 'అఖండ 2' మీద ఎలాంటి హైప్ ఉందో వేరే చెప్పనవసరం లేదు. ఇంటర్వెల్ కే పైసా వసూలని తమన్ స్వయంగా చెబుతున్నాడు. జనవరిలో 'ది రాజా సాబ్' తో తమన్ పనితనం నెక్స్ట్ లెవెల్ కు వెళ్ళాలి. దర్శకుడు మారుతీ అదే చెబుతున్నాడు. ఇవి కాకుండా 'ఇదయం మురళి' అనే తమిళ్ మూవీ కూడా త్వరలో రిలీజ్ కానుంది. చూస్తుంటే తమన్ పునరాగమనం కాస్తా తమన్ వైభవంలా మారబోతోంది.

# వేడి ఇడ్లీలు.. వారం ముందే సిద్ధం



ఇప్పుడు టాలీవుడ్ లో తీవ్రంగా జరుగుతున్న చర్చ కంటెంట్ డెలివరీ. ముఖ్యంగా ఓవర్సీస్ కు సకాలంలో డ్రైవ్స్ పంపకపోతే కలిగే ఇబ్బందులు ఎంత తీవ్రంగా ఉంటాయో ఎన్ఆర్ఐ ఫ్యాన్స్ ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రవాసాంధ్రులే కొరియర్ బాయ్స్ గా మారి డిస్కులను థియేటర్లకు వెళ్లి ఇవ్వాల్సి వచ్చిందంటే చివరి నిమిషం ఒత్తిళ్లను చూసి అర్థం చేసుకోవచ్చు. సరే ఇప్పుడంటే ఏదో అదృష్టం బాగుండి అందరి సహకారంతో ప్రీమియర్లకు ఢోకా లేదు కానీ ఒకవేళ భవిష్యత్తులో ఇదే సహకారం, ఇలాంటి అనుకూలతలు అందరికీ ఉండవుగా. ఈ విషయంలో ధనుష్ చాలా అడ్వాన్స్ గా ఉన్నాడు. అక్టోబర్ 1 విడుదల కాబోతున్న ఇడ్లి కొట్టు కాపీలు సిద్ధమైపోయాయి. ఏడు రోజుల ముందే ఈ లాంఛనం పూర్తి చేసుకోవడంతో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు టెన్షన్ లేకుండా ఉంటారు.

# కృతి శెట్టికే ఎందుకిలా జరుగుతోంది

ఉప్పెన రూపంలో డెబ్యూతోనే సెన్సేషనల్ బ్లాక్ బస్టర్ చూసిన హీరోయిన్ కృతి శెట్టికి ఆ తర్వాత శ్యామ్ సింగ రాయ్, బంగార్రాజుతో డీసెంట్ హిట్లు దక్కేసరికి అమ్మడికి టాలీవుడ్ లో తిరుగులేదని అందరూ అనుకున్నారు. కానీ తర్వాత మొత్తం రివర్స్ అయ్యింది. ఒకటి రెండు కాదు ఏకంగా అయిదు ఫ్లాపులు ఆమె కెరీర్ మీద తీవ్ర ప్రభావం చూపించాయి. మాచర్ల నియోజకవర్గం, ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, వారియర్, కస్టడీ, మనమే ఒకదాన్ని మించి మరొకటి ఆయా హీరోల కెరీర్ లోనే బెస్ట్ డిజాస్టర్స్ అయ్యాయి. మలయాళంలో చేసిన ఏఆర్ఎం ఒకటే కొంచెం ఊరట కలిగించింది. ఇదంతా ఇప్పటిదాకా జరిగిన గతం.అదేంటో కానీ కృతి శెట్టికో విచిత్రమైన సమస్య వచ్చింది. ప్రస్తుతం తను తమిళంలో మూడు సినిమాల్లో ఉంది. కానీ అన్నీ సుదీర్ఘ కాలంగా నిర్మాణంలో ఉంటూ వాయిదాల పర్వంలో నలుగుతున్నాయి. కార్తీ వా వాతియర్ ఎప్పుడు రిలీజవుతుందో నిర్మాతకే అంతు చిక్కడం లేదు. షూటింగ్ అయిపోయిందని అన్నారు. గత ఏడాదే టీజర్ వచ్చింది. తర్వాత సైలెంట్ అయ్యారు. ప్రదీప్ రంగనాథన్ తో చేసిన లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అదిగో ఇదిగో అంటూ ఇప్పుడేమో దీపావళికి ప్లాన్ చేశారు. కానీ ప్రదీప్ నటించిన మరో మూవీ డ్యూడ్ కూడా అదే పండక్కు ఉండటంతో మొదటిది పోస్ట్ పోన్ కావొచ్చనే ప్రచారం చెన్నైవర్గాల్లో ఉంది. లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ సైతం ఏడాదిన్నరకు పైగా ప్రొడక్షన్ లో ఉంది. ఎస్ జె సూర్య ఒక ముఖ్య పాత్ర పోషించగా నయనతార భర్త విగ్నేష్ శివన్ దర్శకత్వం వహించారు. జయం రవితో చేసిన జీనీ కూడా డిలేల వల్ల ఇబ్బందులు ఎదురుకుంటోంది. ఇలా విడుదలైనవి ఫ్లాప్ అవుతూ నమ్మకం పెట్టుకున్నవి లేట్ అవుతూ కృతి శెట్టి పడుతున్న టెన్షన్ అంతా ఇంతా కాదు. వరసగా హిట్లు పడి ఉంటే శ్రీలీల, రష్మిక మందన్నలతో పోటీ పడే సీన్ ఉండేది. కానీ ఇప్పుడా ఛాన్స్ లేదు. ఏదో ఈ మూడిరటిలో కనీసం రెండు సక్సెస్ అయితే కోలీవుడ్ లోనే చక్కగా సెటిలవ్వొచ్చనే ప్లాన్ లో ఉంది ఉప్పెన భామ. చూడాలి ఏం చేస్తుందో.





# అరుదైన గౌరవం దక్కించుకున్న నేచురల్ బ్యూటీ

నేచురల్ బ్యూటీ సాయి పల్లవికి మరో అరుదైన గౌరవం దక్కింది. తమిళనాడు ప్రభుత్వం ప్రతిష్టాత్మక కలైమామణి పురస్కారాలను బుధవారం ప్రకటించింది. తమిళనాడులోని అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ఈ అవార్డును 2021, 2022, 2023 సంవత్సారాలకు కలిపి మొత్తం 90 మందికి ఈ అవార్డులను ప్రకటించింది. ఇందులో 2021వ సంవత్సరానికి గాను సాయి పల్లవితో పాటు దర్శకుడు అండ్ నటుడు ఎస్‌జే సూర్య అవార్డును సొంతం చేసుకున్నారు. 2023వ సంవత్సరానికి గాను మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్.. అలాగే జాతీయ పురస్కారాల విభాగంలో ప్రముఖ నేపథ్య గాయకుడు కె.జె ఏసుదాస్‌కు, ఎంఎస్ సుబ్బలక్ష్మికి ఈ పురస్కారాన్ని ప్రకటించారు. ఇక వీరితో పాటుగా.. దర్శకుడు లింగుసామి, నటుడు విక్రమ్ ప్రభు, మణికందన్ వంటి ప్రముఖులు కూడా ఈ అవార్డుకు ఎంపికయ్యారు. సాహిత్యం, సంగీతం, నాటకం, సినిమా వంటి వివిధ కళా రంగాల్లో కృషి చేసిన వారిని గుర్తించి తమిళనాడు ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందిస్తుంది. త్వరలోనే తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ఈ అవార్డులను ప్రదానం చేయనున్నారు.

Printed Published and Owned by RAJESH BOLLEPAKA Printed at Amulya Publications and Printers Graphics.H.No:2-19/1 Thatikayala Dharmasagar, Hanmakonda.506151 and Published at H.No:2-19/1, Thatikayala, Dharmasagar, Hanmakonda 506151 Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710. Contact:9493669669 Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in